News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in


# CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :341 | ఖమ్మం | బుధవారం జనవరి 21, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## బలవంతంగా ట్రాఫిక్ చలాన్ల వసూలు చేయవద్దు



- వాహనం లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదన్న హైకోర్టు
- వాహనదారుడు చెల్లిస్తేనే చలానా మొత్తం తీసుకోవాలన్న హైకోర్టు
- వాహనదారుడికి చెల్లించడం ఇష్టంలేకపోతే నోటీసులు జారీ చేయాలన్న హైకోర్టు

హైదరాబాద్: పెండింగ్ చలాన్ల విషయంలో ట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వాహనదారులను పెండింగ్ చలాన్లు చెల్లించమని బలవంతపెట్టొద్దని ఆదేశించింది. చలాన్లు చెల్లించాలని బైక్ కీస్ లాక్కోవడం, వాహనాన్ని ఆపేయడం లాంటివి చేయొద్దని హెచ్చరించింది. వాహనదారులు స్వచ్ఛందంగా చలాన్లు చెల్లిస్తేనే పోలీసులు వసూల్ చేసుకోవాలని పేర్కొంది. ఒక వేళ పోలీసులు పెండింగ్ చలాన్లు వసూల్ చేయాలని భావిస్తే చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి వసూల్ చేయాలని సూచించింది. కాగా, ట్రాఫిక్ పోలీసులు నడి రోడ్డుపై బండ్లు ఆపి, తాళం లాక్కొని బలవంతంగా చలాన్లు వసూలు చేస్తున్నారని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై మంగళవారం (జనవరి 20) కోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరుపున న్యాయవాది విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. పెండింగ్ చలాన్ల వసూల్ కోసం ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను ఇబ్బందిపెడుతున్నారని

- మిగతా2లో



## ట్రంప్ కల్లోలం

- దేశంలో రూ.9.86 లక్షల కోట్ల సంపద ఆవిరి
- ఐరోపాపై విరుచుకుపడిన అమెరికా అధ్యక్షుడు
- నేతల ప్రైవేటు సందేశాలను బయటపెట్టిన డొనాల్డ్
- మారిషస్‌కు చాగోస్ అప్పగింత తెలివి తక్కువతనమని వ్యాఖ్య
- ఫ్రాన్స్‌పై 200% సుంకాల హెచ్చరిక
- జీ7 భేటీకి మెక్రాన్ పిలుపు
- దీటుగా స్పందించిన బ్రిటన్
- కుప్పకూలిన స్టాక్‌మార్కెట్లు

వాషింగ్టన్, దావోస్, లండన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఐరోపాలో కల్లోలం సృష్టిస్తున్నారు. గ్రీన్‌లాండ్‌కు మద్దతుగా నిలుస్తున్న దేశాలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తున్నారు. గతంలో తీసుకున్న నిర్ణయాలను తిరగదోడుతున్నారు. ఐరోపా నేతల ప్రైవేటు సంభాషణలనూ బయటపెడుతున్నారు. ఫ్రాన్స్‌పై ఏకంగా 200 శాతం సుంకాలను విధిస్తానని బెదిరించారు. చాగోస్‌ను మారిషస్‌కు అప్పగించాలని బ్రిటన్ గత ఏడాది తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబట్టారు. వీటిపై ఐరోపా దేశాలూ దీటుగానే స్పందిస్తున్నాయి. ప్రతి సుంకాలను

- మిగతా2లో

## దిగ్గజ సంస్థల చూపు తెలంగాణ వైపు...



- ఫ్యూచర్‌సిటీపై యూఏఈ ప్రభుత్వం ఆసక్తి
- సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్‌లు, ట్రాఫిక్, వ్యవసాయం, వాతావరణ మార్పుల్లో గూగుల్ సహకారం
- స్కిల్స్ వర్సిటీలో భాగం కానున్న సౌదీ సంస్థ
- ఏఐ సిటీలో నాలెడ్జ్ హబ్‌కు ముందుకొచ్చిన రాయల్ ఫిలిప్స్
- జీసీసీ ఏర్పాటుకు చొరవ చూపిన యునిలీవర్
- దావోస్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో వివిధ అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధుల భేటీ

ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి తెలంగాణ ప్రభుత్వం క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధి నమూనాను అమలు చేస్తోంది. కోర్ హైదరాబాద్ సిటీని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలు రూపొందించాం. ట్రాఫిక్ కంట్రోల్, సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్ ఇన్నోవేషన్‌కు మరింత మద్దతు, పరస్పర సహకారానికి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. ఎరువుల అతి వినియోగంతో వస్తున్న సమస్యలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. సంజయ్‌గుప్తాతో సీఎం రేవంత్‌రెడ్డి.

దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలిరోజు పర్యటన మంగళవారం విజయవంతంగా మొదలైంది. తెలంగాణతో కలిసి పనిచేసేందుకు వివిధ అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు ఆసక్తి చూపించాయి. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో గూగుల్, ఫిలిప్స్, యునిలీవర్, ఎక్స్ పర్టైజ్ తదితర ప్రఖ్యాత సంస్థలతోపాటు యూఏఈ ప్రభుత్వ ప్రతినిధులు సమావేశమయ్యారు. సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్‌లు, ట్రాఫిక్, వ్యవసాయం,

- మిగతా2లో

## నితిన్ నబీన్ నాకు బాస్



- పార్టీలో నేనొక కార్యకర్తను
- నూతన కమల దళపతి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో మోదీ
- ఓటమిని సమీక్షించుకునే ధైర్యం కాంగ్రెస్‌కు లేదని వ్యాఖ్య
- తెలంగాణ, బెంగాల్‌లోనూ బలపడుతున్నామని వెల్లడి

దిల్లీ: పార్టీకి సంబంధించిన విషయాల్లో తానొక కార్యకర్తను మాత్రమేనని, తనకు బాస్ నితిన్ నబీన్ అని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ‘కార్యకర్తగా పార్టీలో నా పనితీరు నివేదికను కొత్త అధ్యక్షుడికి ఇస్తున్నా. నా సీఆర్ (పనితీరుపై రహస్య నివేదిక)ను ఇప్పుడు ఆయన రాస్తారు. ఆయన మార్గదర్శనం కోసం నిరీక్షిస్తున్నా. భాజపాతోపాటు ఎన్డీయే కూటమి పక్షాలన్నింటి సమన్వయ

- మిగతా2లో

## ప్రత్యేక కేసుల్లో ఇంటి వద్దే ఎఫ్ఐఆర్
### తెలంగాణ పోలీసుల కీలక నిర్ణయం

కొన్ని ప్రత్యేక నేరాల్లో బాధితులు ఠాణాకు వెళ్లి ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేకుండానే.. వారి ఇంటికే వెళ్లి కేసు నమోదు చేయాలని రాష్ట్ర పోలీసు శాఖ నిర్ణయించింది. తీవ్రమైన నేరం బారిన పడినప్పుడు బాధితులు మానసిక ఒత్తిడికి లోనయ్యే అవకాశమున్న దృష్ట్యా ఈ సౌలభ్యం కల్పించబోతోంది. ఈ విధానం అమలుకు సీఐడీ.. ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్‌వోపీ) రూపొందించింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో)లు ఈ ఎస్‌వోపీని అనుసరించాలని సీఐడీ చీఫ్ చారుసిన్హా స్పష్టం చేశారు. నేరం జరిగినట్లు సమాచారం అందిన వెంటనే స్పందించి

- మిగతా2లో



## అది సిట్ కాదు.. పిచ్చి విచారణ



- హరీశ్ రావు సిట్ విచారణపై కేటీఆర్ ఆగ్రహం
- అది సిట్ విచారణ కాదు, పిచ్చి విచారణ అని వ్యాఖ్య
- సింగరేణి టెండర్ల స్కాంలో సీఎం బావమరిది సూత్రధారి అని ఆరోపణ
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్

తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి

- మిగతా2లో



## నిబంధనల్లేని ప్రపంచంలోకి వెళ్తున్నాం

### ట్రేడ్ బజూకాకు సిద్ధం కావాలి
### ఈయూకు మెక్రాన్ పిలుపు

దావోస్: మనం నిబంధనల్లేని ప్రపంచంలోకి వెళుతున్నామని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఆందోళన వ్యక్తంచేశారు. సుంకాల ద్వారా ఐరోపాను అణగదొక్కే అమెరికా ప్రయత్నం అర్థం లేనిదని వ్యాఖ్యానించారు. ట్రంప్ గ్రీన్‌లాండ్ హెచ్చరికల నేపథ్యంలో ట్రేడ్ బజూకాకు (అమెరికా సంస్థలు, వ్యక్తులపై ఆంక్షలు) సిద్ధంకావాలని ఐరోపా కూటమికి పిలుపునిచ్చారు. దావోస్‌లోని ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొన్న ఆయన ట్రంప్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ‘ఇది నిబంధనల్లేని ప్రపంచంలోకి వెళ్లడమే. అంతర్జాతీయ చట్టం బలవంతుల పదఘట్టనల కింద నలిగిపోతోంది. సామ్రాజ్య వాదం మళ్లీ పురుడుపోసుకుంటోంది.

- మిగతా2లో

## సిట్ నన్ను అడగడం కాదు.. నేనే సిట్‌కు వంద ప్రశ్నలు వేశా

### ఏడు గంటల విచారణ అనంతరం హరీశ్ రావు

- దమ్ముంటే విచారణకు సంబంధించిన వీడియోలు విడుదల చేయాలని సవాల్
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో తనకేం సంబంధమని ప్రశ్న
- అప్పుడు నేను హోంమంత్రిగా పని చేశానా అని నిలదీత

- మిగతా2లో



# ట్రంప్ కల్లోలం

-మొదటిపేజీ తరువాయి

ప్రకటిస్తామని హెచ్చరించాయి. ఈయూ–అమెరికాల వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకుంటామని తేల్చి చెప్పాయి. జీ7 భేటీకి సిద్ధమని ఫ్రాన్స్ ప్రకటించింది. ఐరోపా, అమెరికా దౌత్య ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ స్టాక్ మార్కెట్లు పడిపోయాయి. మన దేశంలోని బీఎస్ఈ, ఎన్ఎస్ఈ నేలచూపులు చూశాయి. రూ.9.86 లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరైంది.

**చాగోస్‌పై యూటర్న్**

గతంలో మారిషస్‌కు చాగోస్ ద్వీపాల అప్పగింతపై సానుకూలంగా స్పందించిన ట్రంప్ యూటర్న్ తీసుకున్నారు. 'ఆశ్చర్యకరంగా మన తెలివైన నాటో భాగస్వామి అయిన బ్రిటన్.. హిందూ మహా సముద్రంలో ఉన్న డీగో గార్షియా ద్వీపాన్ని మారిషస్‌కు అప్పగించడానికి ప్రణాళిక రూపొందించింది. అది అమెరికా బాంబర్లకు, నేవీకి కీలక స్థావరం. కారణం లేకుండానే బ్రిటన్ ఆ పని చేస్తోంది. ఈ చర్యను కచ్చితంగా చైనా, రష్యా మన బలహీనత అనే అనుకుంటాయి. అత్యంత కీలకమైన భూభాగాన్ని బ్రిటన్ అప్పగించడం తెలివి తక్కువతనమే. దాని అప్పగింత కారణంగానే గ్రీన్‌లాండ్‌ను అమెరికా కావాలనుకుంటోంది' అని ట్రంప్ మంగళవారం పేర్కొన్నారు. గ్రీన్‌లాండ్ విషయంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు కృషి చేస్తున్న బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌కు ట్రంప్ వ్యాఖ్యలు షాకిచ్చాయి. గ్రీన్‌లాండ్ స్వాధీనం చేసుకుంటానని ట్రంప్ ప్రకటించడం పూర్తిగా తప్పని, అయితే చర్చల ద్వారా ఈ సమస్యకు పరిష్కారం కనుగొంటామని ఆయన సోమవారం ప్రకటించారు.

చాగోస్‌ను మారిషస్‌కు అప్పగించినా మరో వందేళ్లపాటు డీగో గార్షియాలో అమెరికా స్థావరం కొనసాగుతుందని బ్రిటన్ మంత్రి డారెన్ జోన్స్ మంగళవారం స్పష్టం చేశారు.

**ఏఐ జనరేటెడ్ చిత్రాలతో..**

రెండు ఏఐ జనరేటెడ్ చిత్రాలను ట్రంప్ సోమవారం రాత్రి పోస్టు చేశారు. ఒక దాంట్లో ఐరోపా నేతలతో గ్రీన్‌లాండ్ గురించి చర్చిస్తున్నట్లుగా ఉంది. ఈ సందర్భంగా అమెరికా, కెనడా, వెనెజువెలా, గ్రీన్‌లాండ్ మ్యాప్‌లపై అమెరికా జాతీయ జెండాలు ఇంపోజ్ చేసిన చిత్రం కనిపించింది. మరో దాంట్లో గ్రీన్‌లాండ్‌లోని మంచుకొండల్లో అమెరికా జెండాతో ట్రంప్ ఉన్నారు. వెనుక ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగశాఖ మంత్రి మార్కో రుబియో ఉన్నారు. ఈ చిత్రానికి 'గ్రీన్‌లాండ్ అమెరికా భూభాగం. 2026లో ఏర్పాటైంది'అని క్యాప్షన్ కూడా ఉంది.

**ఫ్రాన్స్‌పై సుంకాల దాడి**

గ్రీన్‌లాండ్‌కు గట్టి మద్దతుదారుగా నిలుస్తున్న ఫ్రాన్స్‌పై ట్రంప్ సుంకాలతో విరుచుకుపడ్డారు. 200 శాతం సుంకాలను విధిస్తానని బెదిరించారు. అంతేకాకుండా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తనకు పంపిన ప్రైవేటు సందేశాన్ని బయటపెట్టారు. 'ఫ్రాన్స్ వైన్, షాంపేన్‌లపై 200 శాతం సుంకాలను విధిస్తా. గాజా అభివృద్ధి బోర్డులో మెక్రాన్ చేరతానని చెప్పినా అవసరం లేదు' అని ట్రూత్ సోషల్ మీడియా వేదికలో ట్రంప్ పేర్కొన్నారు. గాజా బోర్డులో చేరబోమని అంతకుముందు మెక్రాన్ ప్రకటించారు.

**ప్రైవేటు సందేశాల వెల్లడి**

గ్రీన్‌లాండ్‌పై ఐరోపా నేతలు పంపిన ప్రైవేటు సందేశాలను ట్రంప్ బయటపెట్టారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు సందర్భంగా తాను ఐరోపా నేతలతో సమావేశమవుతానని ఆయన వెల్లడించారు. అమెరికా జాతీయ, ప్రపంచ భద్రత కోసం గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుని తీరతామని స్పష్టం చేశారు.

మెక్రాన్ తనకు పంపిన ప్రైవేటు సందేశాన్ని ట్రంప్ బయటపెట్టారు. 'సిరియా విషయంలో ఒకేలా వ్యవహరించాం. ఇరాన్ విషయంలోనూ గొప్పగా పని చేశాం. కానీ గ్రీన్‌లాండ్ విషయంలో మీరేం చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు' అని ఆంగ్లంలో మెక్రాన్ ట్రంప్‌నకు సందేశం పంపారు.

దావోస్‌కు వచ్చిన ట్రంప్‌తో భేటీకి సిద్ధమని, జీ7 దేశాల నేతలను ఆహ్వానిస్తానని, వారితోపాటు ఉక్రెయిన్, డెన్మార్క్, సిరియా, రష్యా వారినీ పిలుస్తానని మెక్రాన్ తాజాగా తెలిపారు. గురువారం ట్రంప్‌ను విందుకు తీసుకెళ్తానని చెప్పారు.

నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రూట్ పంపిన సందేశాన్నీ ట్రంప్ బయటపెట్టారు. 'గ్రీన్‌లాండ్‌కు పరిష్కార మార్గం చూసేందుకు కట్టుబడి ఉన్నా. మిమ్మల్ని చూసేందుకు ఎదురుచూస్తున్నా' అని రూట్ తన సందేశంలో పేర్కొన్నారు.

నోబెల్ గురించి పట్టించుకోనని, అది నార్వే ప్రభుత్వం ఇస్తున్న అవార్డని ట్రంప్ వ్యాఖ్యానించారు.

**ముప్పేట దాడికి ఈయూ సిద్ధం**

ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ముప్పేట దాడికి ఐరోపా కూటమి సిద్ధమైంది. ప్రతీకార చర్యలకు ఉన్న పలు అవకాశాలను పరిశీలిస్తోంది. అందులో ముఖ్యంగా మూడింటిపై దృష్టి పెడుతోంది. అందులో.. 1. ప్రతీకార సుంకాలు, 2. ఈయూ–అమెరికా వాణిజ్య ఒప్పందం నిలిపివేత, 3. అమెరికా సంస్థలు, వ్యక్తులపై ఆంక్షలున్నాయి. గ్రీన్‌లాండ్, డెన్మార్క్‌కు ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ గట్టిగా మద్దతిచ్చారు. ఆ దేశ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత విషయంలో ఎటువంటి చర్చలకు తావులేదని మంగళవారం దావోస్‌లో స్పష్టం చేశారు. ఆర్కిటిక్ ప్రాంత రక్షణకు ఐరోపా కట్టుబడి ఉందని తేల్చి చెప్పారు. ట్రంప్ విధిస్తానన్న అదనపు సుంకాలు తప్పని వ్యాఖ్యానించారు.

ట్రంప్ సుంకాల బెదిరింపులు పూర్తిగా అనుచితమని డెన్మార్క్ మంత్రి మేరీ జెర్రీ వ్యాఖ్యానించారు. గ్రీన్‌లాండ్ విషయంలో ఐరోపా దేశాలు మరింత బలంగా నిలవాలని ఆకాంక్షించారు.

సుంకాల అంశంలో ఐరోపా దేశాలకు కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ (డెమోక్రాట్) మద్దతు తెలిపారు. అయితే ఐరోపా నేతల స్పందన పేలవంగా ఉందని, వారంతా గట్టిగా నిలవాలని సూచించారు.

ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో ఐరోపా స్టాక్ మార్కెట్లు పడిపోయాయి.

# నితిన్ నబీన్ నాకు బాస్

-మొదటిపేజీ తరువాయి

బాధ్యత ఆయనదే' అని చెప్పారు.

భాజపా జాతీయాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన 45 ఏళ్ల నితిన్ నబీన్ మంగళవారం దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. బూత్ నుంచి జాతీయ స్థాయి వరకు వివిధ పదవులకు జరిగిన ఎన్నికల ఫలితాలను రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ లాంఛనంగా ఈ వేదికపై ప్రకటించి, నితిన్‌కు ధ్రువపత్రాన్ని అందజేశారు. తర్వాత మోదీ, కేంద్ర మంత్రులు ఆయన్ని ఛాంబర్‌కు తోడ్కొనివెళ్లారు.

**సున్నా నుంచి శిఖరాగ్రానికి**

"భాజపాలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలరు. పార్టీలో నిర్ణయాలు, ఎంపిక అన్నీ.. ప్రజాస్వామ్య యుతంగానే ఉంటాయి. గతంలో వాజ్‌పేయీ, ఆడ్వాణీ, వెంకయ్యనాయుడు, మురళీమనోహర్ జోషిల నేతృత్వంలో మనం సున్నా నుంచి శిఖరాగ్రం వరకు చేరి విజయాలు సాధించాం. ఈ శతాబ్దంలో వెంకయ్యనాయుడు, గడ్కరీ పార్టీని విస్తరించారు. రాజ్‌నాథ్ నేతృత్వంలో కేంద్రంలో మొదటిసారి సొంతంగా మనం మెజార్టీ సాధించాం. అమిత్‌షా హయాంలో అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఏర్పాటు చేయడంతోపాటు రెండోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చాం. నడ్డా నేతృత్వంలో పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు బలపడ్డాం.

కార్యకర్తను అనిపించుకోవడమే గర్వకారణం

గ్రామస్థాయి నుంచి మన పార్టీ నిర్మాణం పటిష్ఠంగా ఉంది. భాజపా కార్యకర్తను అనిపించుకోవడమే నాకు గర్వకారణం. ప్రతి కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. భాజపా చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుం దని ప్రజలు భావిస్తున్నారు. బెంగాల్, తెలంగాణలో బలపడుతు న్నాం. కేరళలోగెలిచే అవకాశాలున్నాయి" అని చెప్పారు.

**కాంగ్రెస్ తప్పిదాలను మనం చేయొద్దు**

కాంగ్రెస్ చేస్తున్న తప్పిదాల నుంచి భాజపా కార్యకర్తలు పాఠాలు నేర్చుకుని అలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని మోదీ సూచించారు. 1984లో 400 పైగా లోక్‌సభ స్థానాలు గెలుచుకున్న ఆ పార్టీ ఇప్పుడు 100 మార్కును దాటడానికి ఆపసోపాలు పడుతోందని ఎద్దేవా చేశారు. పార్టీ క్షీణతపై కాంగ్రెస్ ఎన్నడూ సమీక్షించుకోలేదని, అలాంటిది చేస్తే పార్టీ ఎవరి నియంత్రణలో ఉందో వారి గురించి ప్రశ్నలు తలెత్తుతాయనే భయం కాంగ్రెస్‌కు ఉందని విమర్శించారు. సమీక్షించుకునే ధైర్యమే ఆ పార్టీకి లేదన్నారు. భాజపా మాత్రం ఎన్నికల్లో విజయం తర్వాత కూడా ఏయే ప్రాంతాల్లో ఇంకా మెరుగుపడాల్సి ఉందనే సమీక్షను చేస్తుంటుందని చెప్పారు. 'భాజపా అంటే ఒక సంప్రదాయం.. ఒక కుటుంబం. సభ్యత్వాల కంటే సంబంధాలకు మనం విలువిస్తాం. పనిచేయడం జీవితకాల బాధ్యత' అని మోదీ పేర్కొన్నారు.

**యువత రావాలి: నబీన్**

నబీన్ మాట్లాడుతూ యువత రాజకీయాలకు దూరంగా ఉండటం పరిష్కారం కాదని, ఈ రంగంలోకి వచ్చి క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త చేసే ప్రయత్నాన్ని పార్టీ గుర్తిస్తుందని చెప్పారు. భారతీయ సంప్రదాయాలకు ఆటంకం కలిగించే పార్టీలను ఓడించాల్సిన అవసరం ఉందన్నారు.

**అక్రమ వలసదారులను వెళ్లగొట్టాల్సిందే!**

ప్రపంచ దిగ్గజాలుగా చెప్పుకొనే దేశాలు కూడా అక్రమ వలసదారుల్ని గుర్తించి వెళ్లగొడుతున్నాయి. దాన్నెవరూ ప్రశ్నించడంలేదు. మన దేశంలోనూ ఇలా జరగాలి. అర్బన్ నక్సల్స్‌తో సవాళ్లున్నాయి. నాగురించి సానుకూలంగా మాట్లాడినవారిని, ఏడాదికో చిన్న ట్వీట్ చేసినవారిని కూడా వెంటాడి అంటరానివారిగా చేయడమే వీరి పనిగా మారింది.

ప్రధాని మోదీ

# దిగ్గజ సంస్థల చూపు తెలంగాణ వైపు...

- మొదటి పేజి తరువాయి

వాతావరణ మార్పుల్లో సహకారం అందించేందుకు గూగుల్ ముందుకురాగా... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నెలకొల్పనున్న భారత భవిష్య నగరం(ఫ్యూచర్ సిటీ)లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ఏర్పాటుకు యూఏఈ ప్రభుత్వం ఆసక్తి కనబర్చింది. నైపుణ్యవర్సిటీలో భాగం కావడానికి సౌదీ సంస్థ ఎక్స్ పర్టైజ్, ఏఐసిటీలో నాలెడ్జ్ హబ్‌కు ఫిలిప్స్, జీసీసీ ఏర్పాటుకు యునిలీవర్ సంస్థలు సంసిద్ధత వ్యక్తంచేశాయి.

**ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కలిసివస్తాం: యూఏఈ**

భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేసేందుకు, ఇందుకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి హెచ్.ఈ.అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ తెలిపారు. దావోస్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో మంగళవారం ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను వివరించారు. "2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం. దేశంలోనే తొలి నెట్–జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకోనున్న ఫ్యూచర్‌సిటీలో... ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, నివాస, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తున్నాం. ఈ ప్రాజెక్ట్‌లో ఇప్పటికే మారుబేని, సెమ్ కార్ప్ వంటి అంతర్జాతీయ సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయి. రిలయన్స్ గ్రూప్ వంతారాతో కొత్త జూ ఏర్పాటుకు అవగాహన ఒప్పందం కుదిరింది" అని సీఎం వెల్లడించారు. అబ్దుల్లా బిన్ తౌక్అల్ మార్రీ మాట్లాడుతూ... ప్రాజెక్ట్ వేగవంతమయ్యేందుకు యూఏఈ, తెలంగాణ అధికారులతో సంయుక్త టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని, యూఏఈ ఫుడ్ క్లస్టర్‌తో కలిసి తెలంగాణలోని గ్రామీణ, వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు.

**ఏటా 5వేల మంది నిపుణుల అవసరం: సౌదీ సంస్థ**

సౌదీ అరేబియాకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థ 'ఎక్స్ పర్టైజ్'.. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో భాగస్వామ్యయ్యేందుకు ఆసక్తి వ్యక్తంచేసింది. సంస్థ ప్రెసిడెంట్, సీఈవో మొహమ్మద్ ఆసిఫ్... 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... విద్యా వ్యవస్థకు, పరిశ్రమలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించే లక్ష్యంతోనే స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... "భారత్‌లో పూర్తిగా పరిశ్రమల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తొలి విశ్వవిద్యాలయమిది" అని చెప్పారు. ఎక్స్ పర్టైజ్ సంస్థ సీఈవో మొహమ్మద్ ఆసిఫ్ మాట్లాడుతూ... "మేం ప్రతి సంవత్సరం దాదాపు 5వేల మంది నైపుణ్య సిబ్బందిని నియమించుకుంటాం. ఈ క్రతువులో స్కిల్స్ యూనివర్సిటీని భాగస్వామ్యం చేసుకుంటాం. యువతకు శిక్షణ ఇస్తాం" అని వెల్లడించారు. మధ్య ఆసియా ప్రాంతంలో ఈ సంస్థ.. పెట్రో కెమికల్స్, చమురు, సహజవాయువు, ఎరువులు, స్టీల్, సిమెంట్, నీటిశుద్ధి, విద్యుదుత్పత్తి వంటి నైపుణ్యాధారిత రంగాల్లో ప్లాంట్‌ల నిర్వహణ సేవలను అందిస్తోంది.

**జీసీసీ ఏర్పాటు అవకాశాలను పరిశీలిస్తాం: యునిలీవర్**

దావోస్‌లో రేవంత్‌రెడ్డి బృందం... యునిలీవర్ సంస్థ చీఫ్ సప్లై చైన్ అండ్ ఆపరేషన్స్ ఆఫీసర్ విలియం ఉయిజెన్‌తో సమావేశమైంది. తెలంగాణలో జీసీసీ ఏర్పాటు అంశంపై విస్తృతంగా చర్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... హైదరాబాద్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు కేంద్రంగా మారుతోందన్నారు. దాంతో స్పందించిన విలియం ఉయిజెన్... జీసీసీ ఏర్పాటు అవకాశాలను తమ సంస్థ సానుకూలంగా పరిశీలిస్తుందని హామీ ఇచ్చారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ఇప్పటికే మెక్‌డొనాల్డ్స్, హైనెకెన్, కాస్టకో వంటి ప్రముఖ ఎఫ్ఎంసీజీ సంస్థల జీసీసీలు విజయవంతంగా పనిచేస్తున్నాయన్నారు.

**తెలంగాణతో భాగస్వామ్యం అవుతాం: గూగుల్**

ప్రపంచ టెక్ దిగ్గజం 'గూగుల్'... వివిధ రంగాల్లో తెలంగాణతో భాగస్వామ్యం అవుతామని తెలిపింది. ఈ మేరకు దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డితో మంగళవారం గూగుల్ ఆసియా పసిఫిక్ ఏరియా(ఏపీఏసీ) ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా సమావేశమయ్యారు. వాతావరణంలో పెను మార్పులు, వ్యవసాయంపై దాని ప్రభావం, పట్టణాల్లో పెరుగుతున్న కాలుష్యం వంటి సమస్యల పరిష్కారాలపై సమగ్రంగా చర్చించారు. గూగుల్ ఫర్ స్టార్టప్స్ తొలి హబ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినందుకు గూగుల్ బృందానికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంజయ్ గుప్తా మాట్లాడుతూ... ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయం, స్టార్టప్‌లు, వాతావరణ మార్పులపై తెలంగాణకు సంపూర్ణ మద్దతు అందించేందుకు గూగుల్ సిద్ధంగా ఉందన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... తెలంగాణలో అమలు చేస్తున్న విస్తృత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్కిల్స్ యూనివర్సిటీ, బీఎఫ్ఎస్ఐ స్కిల్లింగ్, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలాతో భాగస్వామ్యం, ఏఐ పాఠ్యాంశాల అమలును ప్రస్తావించారు.

## నిబంధనల్లేని ప్రపంచంలోకి వెళ్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

ట్రంప్ అంతులేని సుంకాలు మౌలికంగా ఆమోదయోగ్యం కాదు. ఐరోపా నెమ్మదిగా సాగవచ్చు. కానీ అది చట్టానికి లోబడి పని చేస్తుంది. మేము బెదిరించే వారికంటే గౌరవానికి ప్రాధాన్యమిస్తాం. ట్రేడ్ బజూకా అమల్లో రెండో ఆలోచన చేయవద్దు. మనం నిర్బంధ వ్యతిరేక చర్యలను చేపట్టాల్సిన పరిస్థితిలో ఉన్నాం. ప్రస్తుత కఠిన పరిస్థితుల్లో మనం ఈ విధానాన్ని అనుసరించడానికి వెనుకాడకూడదు. ఈ విధానం రాజకీయ బ్లాక్ మెయిల్ నుంచి రక్షణకు రూపొందించింది. మనం దీనిని అమలుచేస్తే అమెరికాపై 81 బిలియన్ పౌండ్ల సుంకాలు పడతాయి. అయితే ఇది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మనసును మార్చడానికి ఎంతవరకు ఉపయోగపడుతుందన్న భయాలూ ఉన్నాయి' అని మెక్రాన్ పేర్కొన్నారు.

**'గ్రీన్‌లాండ్' సుంకాలను వ్యతిరేకిస్తున్నాం: కెనడా**

గ్రీన్‌లాండ్ విషయంలో సహకరించని దేశాలపై అదనపు సుంకాలను విధిస్తానని ట్రంప్ హెచ్చరించడాన్ని కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా ఖండించారు. తాము గ్రీన్‌లాండ్, డెన్మార్క్‌లకు అండగా ఉంటామని దావోస్‌లో స్పష్టం చేశారు. నాటో రాజ్యాంగంలోని ఆర్టికల్ 5 ప్రకారం.. కూటమిలోని ఏ ఒక్క దేశంపై దాడి చేసినా మొత్తం కూటమిపై దాడి చేసినట్లేనని తేల్చి చెప్పారు.

## సిట్ నన్ను అడగడం కాదు.. నేనే సిట్‌కు వంద ప్రశ్నలు వేశా

హైదరాబాద్ పెన్ పవర్: ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తనను ప్రశ్నించడం కాదని, తానే సిట్‌కు వంద ప్రశ్నలు వేశానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. దమ్ముంటే ఈరోజు విచారణకు సంబంధించిన వీడియోలను విడుదల చేయాలని ఆయన సవాల్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో తనకు సంబంధం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తాను హోంమంత్రిగా ఎప్పుడైనా పని చేశానా అని వ్యాఖ్యానించారు. నాటి డీజీపీ, చీఫ్ ఇంటెలిజెన్స్‌ను కూడా విచారణకు పిలవాలని ఆయన డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీశ్ రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు దాదాపు ఏడు గంటల పాటు విచారించారు. అనంతరం ఆయన బీఆర్ఎస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నోటీసులు, విచారణలు బీఆర్ఎస్‌ను భయపెట్టలేవని ఆయన అన్నారు. రేపు ప్రజా కోర్టులో కాంగ్రెస్ సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల గురించి మంత్రులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అరెస్టులు తమకు కొత్తేమీ కాదని ఆయన అన్నారు. ముగ్గురు అధికారులతో కూడిన సిట్ దర్యాప్తు బృందం తనను ప్రశ్నించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజాయతీపరుడైతే ఈ అంశంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిరికిపందలా పోలీసులను వెనుకబెట్టుకుని కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. చట్టంపై తమకు గౌరవం ఉందని, సిట్ అధికారులు ఎన్నిసార్లు పిలిచినా విచారణకు హాజరవుతానని ఆయన అన్నారు. వారి కుంభకోణాలు, చీకటి రాజకీయాలను బయటపెడుతున్నామని తమపై కేసులు పెడుతున్నారని హరీశ్ ఆరోపించారు. మీ దోపిడీలను ప్రశ్నిస్తున్నామని, మాపై కేసులు పెడతారా అని నిలదీశారు. తమపై అన్నీ నిరాధార ఆరోపణలేనని, సొల్లు పురాణాలేనని విమర్శించారు. తనను అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాష వింటేనే రోత పుడుతోందని అన్నారు.

రేవంత్ రెడ్డిలా తమకు వెన్నుపోట్లు తెలియవని, పోరాటాలు మాత్రమే తెలుసని ఆయన అన్నారు. కేసీఆర్ తమకు నేర్పింది పోరాటమే అన్నారు. ఇప్పుడు తనకు సిట్ ద్వారా వచ్చిన నోటీసులు మీ పతనానికి నాంది అని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ధైర్యం ఉంటే తమను రాజకీయంగా ఎదుర్కోవాలని అన్నారు. మీ చిల్లర, బురద, కుట్ర, కుతంత్రాల రాజకీయాలు ఇక నడవవని అన్నారు. ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు విస్మరించారని ఆరోపించారు.

## బలవంతంగా ట్రాఫిక్ చలాన్లు వసూలు చేయవద్దు

- మొదటి పేజి తరువాయి

కోర్టుకు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పెండింగ్ చలాన్ల విషయంలో ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. బలవంతంగా పెండింగ్ చలాన్లు వసూల్ చేయొద్దని పోలీసులను ఆదేశించింది.

## ప్రత్యేక కేసుల్లో ఇంటి వద్దే ఎఫ్ఐఆర్

- మొదటి పేజి తరువాయి

జీరో ఎఫ్ఐఆర్ సహా ఏ రూపంలోనైనా కేసు నమోదు చేయాలని భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) నిబంధనలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో బాధితుల గౌరవానికి, హక్కులకు భంగం కలిగించకుండా పోలీస్ సేవలందించడమే లక్ష్యంగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు సీఐడీ ప్రకటించింది. బాధితులు ఠాణాకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని నిర్ణయించడం దేశంలోనే తొలిసారి కావడం ప్రాధాన్యం సంతరించుకొంది.

**ఫోన్ కాల్‌తో ఇంటికే పోలీస్ అధికారి**

కొన్ని ప్రత్యేక నేరాలు జరిగిన సమయంలో బాధితులు ఫోన్ చేసి సమాచారం ఇస్తే.. పోలీసులే వారి వద్దకు వెళతారు. ఫిర్యాదు స్వీకరించి.. వివరాలను పోలీస్‌స్టేషన్‌కు పంపించి ఎఫ్ఐఆర్ నమోదు చేయిస్తారు. ఆ ప్రతిని బాధితులకు అందజేస్తారు. అక్కడికక్కడే సాక్ష్యాల సేకరణతోపాటు బాధితుల వాంగ్మూలం నమోదు వంటి చర్యలు తీసుకుంటారు.

**ఏఏ కేసుల్లో ఈ ఎస్‌వోపీ అమలు చేస్తారంటే..**

మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు
శారీరక దాడులు
పోక్సో చట్టం కేసులు
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కేసులు
బాల్య వివాహాల నిషేధ చట్టం
ర్యాగింగ్ నిరోధక చట్టం
ఆస్తి సంబంధ వివాదాల్లో బాధితులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనైనప్పుడు.

## అది సిట్ కాదు.. పిచ్చి విచారణ

- మొదటి పేజి తరువాయి

హరీశ్ రావును సిట్ విచారించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇది సిట్ విచారణ కాదని, పిచ్చి విచారణ అని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. న్యాయం కోసం హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకైనా వెళతామని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతోందని ఆరోపించారు. సింగరేణి టెండర్ల కుంభకోణంలో అసలు సూత్రధారి ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డేనని సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## చేనేత కార్మిక సంఘం క్యాలెండర్



**సి కె న్యూస్ రిపోర్టర్ శైక్ అజీజ్:** తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ముద్రించిన 2026 క్యాలెండర్ ను సోమవారం కలెక్టరేట్ భవన్లో జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ఆవిష్కరించారు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత కళాకారులు చేనేత వృత్తి పరికరాలు మగ్గం నాడే నూలు విధానాన్ని తెలియజేస్తూ క్యాలెండర్ ముద్రించడం అభినందనీయమని అన్నారు. చేనేత కార్మికుల రక్షణ కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలు అందరికీ చేరే విధంగా కృషి చేయాలని కోరారు.

తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు రుణమాఫీ, చేనేత భరోసా, పవర్లూమ్ త్రిఫ్ట్ ఫండ్ అమలు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేసిన వస్త్రాలు అమ్ముడు పోక నూలు రంగులు రసాయనాలు ధరలు పెరిగి కూలి గిట్టుబాటు గాక ఆకలి చావులు ఆత్మహత్యలు పెరుగుతున్నాయని అన్నారు స్టేట్ కమిషనర్ కార్యాలయం ముందు అనేకమార్లు ధర్నాలు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే చేనేత కార్మికులకు ప్రకటించిన పథకాలు అమలు చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్ నాయకులు కర్నాటి వెంకటేశం జిల్లా ఉపాధ్యక్షులు వనం రాములు, గడ్డం దశరథ,ఏలే శ్రీనివాస్ ,రచ్చ ఉపేందర్, గుర్రం శ్రీనివాస్, రాపోలు వెంకన్న, కర్నాటి యాదగిరి, పున్న వెంకటేష్, పోశం వెంకన్న, గంజి నాగరాజు, గంజి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ కి వినతిపత్రం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,**తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పులిగంటి వెంకటేశ్వర్లు సంఘ సభ్యులు కలిసి పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత ని జిల్లా పరిషత్ కార్యాలయం నందు కలిసి 4వ తరగతి ఉద్యోగుల సమస్యలను అర్హత గల వారికి వెంటనే ప్రమోషన్స్ ఇప్పించాలని, యూనిఫామ్స్ ఇప్పించాలని, గతంలో ఇచ్చేటువంటి స్టిచ్చింగ్ చార్జెస్ ఇప్పుడు సరిపోవడంలేదని వాటిని పెంచాలని సంఘం తరఫున కోరడం జరిగింది దానికి కమిషనర్ సానుకూలంగా స్పందించారు

## ఉపసర్పంచ్ శాలువాతో సత్కరించిన ఎమ్మార్పీఎస్ సంఘం




**జనవరి 20 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట / మెదక్ జిల్లా మంగళవారం తూప్రాన్ మండల కేంద్రం ఐ బి గెస్ట్ హౌస్ నందు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘ సంఘాలు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది

సామాజిక ఉద్యమాల నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మంద క్రిష్ణ మాదిగ ఆదేశాల మేరకు తూప్రాన్ ఐబి గెస్ట్ హౌస్ నందు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సూర్యాపేట జిల్లా లో గత రెండు నెలలుగా జరుగుతున్నటువంటి కర్ల రాజేష్ కి జరిగిన అన్యాయం పట్ల నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన నాయకత్వం ముందంజలో ఉండాలని తెలియజేస్తూ మరి ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయుటలో మందకృష్ణ మాదిగ ఎలాంటి ఆదేశం ఇచ్చినప్పటికీ ఎట్టి పరిస్థితిలోనూ నిర్వహించే విధంగా కార్యాచరణ ఉంటుంది కావున విషయం అందరికీ అర్థమయ్యేలా వివరణ తెలియజేస్తూ సమావేశం నిర్వహించడం జరిగింది.

సమావేశానికి ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గౌరవనీయులు చెట్లపల్లి యాదగిరి మాదిగ అన్నగారు ఎం ఎస్ పి సీనియర్ నాయకులు

తాడేప మహేందర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శివన్న గారి ఎల్ ఎస్

జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల పరమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి, మాదిగ ప్రత్యేకంగా కొలుపుల రామస్వామి మాదిగ రుక్మాపూర్ గ్రామ ఉపసర్పంచ్ గ ఎన్నిక అయినా సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అద్యక్షులు చేట్లపల్లి యాదగిరి మాదిగ జిల్లా మరియు వివిధ మండల నాయకులు జిల్లా మహిళా నాయకులు మదవి తదితరులు శలువతొ సన్మానం చేశరు రాంజంగం గ్రంధం ఇచ్చరు ఎమ్మార్పీఎస్ మనోహరాబాద్ మండల అధ్యక్షులు వర్గంటి మురళి మాదిగ

మనోహరాబాద్ మండల్ ఎం ఎస్ పి నాయకులు బక్క శ్రీనివాస్ మాదిగ అన్నగారు

ఎమ్మార్పీఎస్ నిజాంపేట్ మండల్ అధ్యక్షులు శివ నూరి రామస్వామి మాదిగ

మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మాధవి పల్లెపాటి మాదిగ

ఇట్టి కార్యక్రమానికి హాజరవడం జరిగింది. సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తూ. ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు చట్లపల్లి యాదగిరి మాదిగ

# రాబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీస్ అధికారులంతా బాధ్యతగా పనిచేయాలి.

- ఎస్పీ రోహిత్ రాజు.
- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి.
- జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20:**జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని పోలీసు అధికారులతో సోమవారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులందరూ బాధ్యతగా తమ విధులు నిర్వర్తించాలని సూచించారు.ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని అనుసరించి పటిష్టమైన ప్రణాళికను తయారు చేసుకోవాలని సూచించారు ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు ర్యాలీలు,సభలకు అనుమతి తీసుకోవడం తప్పనిసరని,ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తప్పవని తెలిపారు.

పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల ఫైళ్లను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. న్యాయాధికారుల తో సమన్వయంతో కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు.ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడి తమ డబ్బును కోల్పోకుండా,నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.రౌడీ షీటర్లు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి రవాణా,మట్కా,పేకాట,కోడి పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి హాట్ స్పాట్స్ నందు నిత్యం పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " అరివే-అలైవ్" కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఫోక్సో కేసుల్లోని నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పి చంద్రభాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి,సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్ మరియు సిఐలు,ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## జనవరి 23,24,25 తేదీల్లో ఖమ్మంలో జరిగే పిడిఎస్ యూ 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

- 23వ రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ.
- పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జనవరి 23,24,25 తేదీల్లో ఖమ్మం పట్టణంలో జరగనున్న 23వ రాష్ట్ర మహాసభల గోడపత్రికను భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగం సంక్షోభంలో ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు లేవనీ, సంక్షేమ వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారనీ, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు కావట్లేదని, ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం కోసం ఒక్కో విద్యార్థి పై వెచ్చించే డైట్ చార్జీలు సరిపోవట్లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విచారంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. రాష్ట్రంలో పాఠశాల విద్యను గాడిలో పెట్టేందుకు ఎంఈఓ, డీఈవో, డిప్యూటీ డిఇఓ రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారానికి తగు చొరవ చూపాలని కోరారు. 23వ రాష్ట్ర మహాసభలలో రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించనున్నట్లు, పలు తీర్మానాలు చేసి ఆయా సమస్యలపై భవిష్యత్తులో పోరాటాలు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. 23వ తేదీన వేలాదిమంది విద్యార్థులతో భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందనీ విద్యార్థులు వేలాదిగా హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు జార్జి, ప్రవీణ్, సందీప్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## విద్య గిరిజన పిల్లల భవిష్యత్తుకు మార్గం.

**ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల సందర్శనలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 20,** రామవరం మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ( ఈ ఎం ఆర్ ఎస్) ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సాధారణ కార్యకలాపాలు, మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాల పై అధికారులను అడిగి సమగ్రంగా తెలుసుకున్నారు.

పాఠశాలలో గిరిజన విద్యార్థుల విద్యా అవసరాలు, పాఠ్యపుస్తకాల లభ్యత, బోధనా విధానాలు, అకాడమిక్ సపోర్ట్ వ్యవస్థపై జిల్లా కలెక్టర్ వివరంగా ఆరా తీశారు. విద్యార్థుల సమగ్ర విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని రకాల పుస్తకాలు, విద్యా వనరులు అందిస్తామని తెలిపారు. గిరిజన విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు సాగేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

పాఠశాలలోని క్రీడా మైదానం అభివృద్ధి, క్రీడా పరికరాల లభ్యత, విద్యార్థుల శారీరక ఆరోగ్యం, క్రీడల ద్వారా క్రమశిక్షణ పెంపొందించే అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో కీలకమని తెలిపారు. అనంతరం పాఠశాల మెస్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, పోషక విలువలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తగిన పోషకాహారం తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



పాఠశాల ప్రాంగణాన్ని పూర్తిగా పరిశీలించిన జిల్లా కలెక్టర్, అంతర్గత రహదారులు గుంతలమయంగా ఉన్న విషయాన్ని గమనించి, వాటి అభివృద్ధికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో సన్నిహితంగా మమేకమైన జిల్లా కలెక్టర్, గిరిజన పిల్లల అభ్యుదయానికి తనకు ప్రత్యేక ఆసక్తి ఉందని తెలిపారు. విద్యనే ఆయుధంగా చేసుకొని గిరిజన విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు.

ఈ సందర్శనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్, బోధన బోధనేతర సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ పైప్ లీకేజీని రిపేర్ చేయించిన సర్పంచ్ వీరబాబు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తిరుమలాపురం టు తిమ్మినేని పాలెం వెళ్లే రోడ్డులో తిరుమలాపురం గ్రామానికి మిషన్ భగీరథ మంచినీటినీ అందించే అండర్ గ్రౌండ్ పైప్ లీకేజీతో తిరుమలాపురం గ్రామానికి మంచినీళు నిలిచిపోవడంతో ఈ రోజు అండర్ గ్రౌండ్ పైప్ లీకేజీని యుద్ధ ప్రాతిపదికన రిపేరు చేపిస్తున్న తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బెతానీ సంరక్షక అనాధాశ్రమంలో సోదరుని జన్మదిన వేడుకలు





**జనవరి 20 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట / చేపూరి సురేష్ 37 వ పుట్టినరోజు సందర్భంగా మెదక్ జిల్లా శివంపేట్ మండలం మగ్గంపూర్ గ్రామ శివారులో గల బెతానీ సంరక్షక అనాధాశ్రమంలో పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఈ ఆశ్రమంలో 70 మంది చిన్నపిల్లలు మొదలుకొని 40 సంవత్సరాలు వయసు గల వారు ఉన్నారు. వీరిలో చాలామంది వికలాంగులు మరియు మతిస్థిమితం లేని వారు ఉన్నారు. సోషల్ వర్కర్ వీరబాబు ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది. వీరబాబు మాట్లాడుతూ మీ యొక్క సహోదరుడైన చేపూరి సురేష్ యొక్క పుట్టినరోజు వేడుకలు మా ఆశ్రమంలో చేసుకోవడం చాలా సంతోషమని ఆయన ఆత్మకు శాంతి కలగాలని వీరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, సోషల్ వర్కర్ వీరబాబు, సిస్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

## మరో గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**సి కె న్యూస్ రిపోర్టర్ శైక్ అజీజ్:**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈనెల 16 తేదీ సాయంత్రం 4:00 గంటలకు గీత వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతుండగా ఆత్మకూరు మండలం (ఎ) పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి రాములు గౌడ్ తండ్రి అంజయ్య గౌడ్ వయస్సు (55) తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు పడడం జరిగింది కాలువిరిగి వెన్నుముకకు చాతి కి తీవ్ర గాయాలు అవడంతో పరిస్థితి విషమంగా ఉండడంతో హుటా హుటిన నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ కు తరలించడం జరిగింది.

ఈ రోజు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, మరియు రాష్ట్ర గౌడ యువజన సంఘం అధ్యక్షులు గనగాని మల్లేశం గౌడ్ తాళ్లపల్లి రాములు గౌడ్ గారిని పరామర్శించి త్వరగా కోలుకొని క్షేమంగా ఇంటికి వెళ్లాలని కోరుకుంటూ అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రమాదవశాత్తు చెట్టు మీద నుంచి ప్రమాదావశాత్తు పడి చికిత్స పొందుతున్న గీతా కార్మికుడుకి వెంటనే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి.

**ఎస్పీ రోహిత్ రాజు..**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,**పాల్వంచ కే ఎల్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్రైవ్ – అలైవ్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్పీ. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాల పై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే అర్రైవ్ – అలైవ్–2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన అర్రైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాల్వంచలోని కేఎల్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు.పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా కొన్ని వీడియోలు, ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రతా నియమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు.

అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు. అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు. చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు.ఓటీపి,హనీ ట్రాప్,ఆన్లైన్ ట్రేడింగ్,సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.

**గంజాయి సేవిస్తూ పట్టుబడితే జైలుకే**

ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ,సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,జిల్లా రవాణాధికారి భూషితా రెడ్డి,మోటారు వాహనాల అధికారి వెంకట రమణ,కళాశాల చైర్మన్ నాగమణి,డైరెక్టర్ సిద్దార్థ రెడ్డి,పాల్వంచ సీఐ సతీష్,ఎస్సై సుమన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి.

: జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్)జనవరి 20,** త్వరలో జరగబోయే మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ అన్నారు. ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు గాను ఆర్ఓలు , ఏఆర్ఓలు కు మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి కె. శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఆర్ఓలు, ఏఆర్ఓల విధులు, బాధ్యతలను విస్తృతంగా వివరించారు. నోటీసుల జారీ నుంచి ప్రారంభించి నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన , పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం, ఎన్నికల గుర్తుల కేటాయింపు విధానం, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, పోలింగ్ స్టేషన్ల పరిశీలన, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడం, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.ఎన్నికల నిర్వహణలో పూర్తి అవగాహన కలిగి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అధికారులు సూచించారు.

మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఉపయోగించే ఫారాలపై, ముఖ్యంగా నామినేషన్ ఫారాల భర్తీ విధానం, జాగ్రత్తలు తదితర అంశాలను ట్రైనింగ్ అడిషనల్ నోడల్ అధికారి పి. సాయి కృష్ణ వివరించారు. అలాగే, గత ఎన్నికల సమయంలో ఎదురైన అనుభవాలు, సమస్యలు, వాటి పరిష్కారాలపై ఎంపీడీవో శ్రీనివాస్ వివరించారు.

శిక్షణలో ప్రత్యేకంగా, బ్యాలెట్ పేపర్లు మరియు పోలింగ్ బాక్స్‌ల ద్వారా నిర్వహించే పురపాలక ఎన్నికల సమయంలో ప్రిసైడింగ్ అధికారులు తమ విధుల్లో అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని, వార్డుల వారీ పోలింగ్ కేంద్రాలను సమగ్రంగా పర్యవేక్షించి ఎన్నికల ప్రతి దశను నియమాలకు అనుగుణంగా నిర్వహించవలసిన విధానాన్ని అధికారులు హైలైట్ చేశారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పాటు సుమారు 200 మంది ఆర్ఓలు, ఏఆర్ఓలు పాల్గొన్నారు.ద

# విద్యుత్ షాక్ తో రైతు మృతి



**జనవరి 20 (సి కే న్యూస్) చేగుంట /**విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన ఘటన, చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన మ్యాకల కిష్టయ్య (55) తన వ్యవసాయం పొలం వద్ద విద్యుత్ మరమ్మత్తులు చేస్తుండగా చేతికి వైర్ తగలడంతో షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు, విషయం తెలుసుకున్న చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు..



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం చిన్నమండవ గ్రామానికి చెందిన, కాశీమాల పెద్దవెంకటిమేరమ్మ దంపతులు నిన్న మధ్యాహ్నం ఖమ్మం నుండి వైరా వెళు ండగా ఖమ్మంలో శ్రీ శ్రీ సర్కిల్ దగ్గర అతి వేగంతో వచ్చి లారీ వారిని డీకొట్టడంతో కాశీ మాల పెద్ద వెంకటి ఎడమ కాలు మోకాలు దగ్గర పూర్తిగా తెగిపోయినది, అతని భార్యకు రెండు పక్కటెముకులుకుడికాలు విరిగినవిఈ సమాచారం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్ హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి, డాక్టర్ ని సంప్రదించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు,అలాగే వారికి ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో, మీకు సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పిస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోచర్ల చంద్రశేఖర్ కాసిమాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టు టౌన్ సీఐ ప్రతాప్ ఆధ్వర్యంలో అరివ్-ఆలివ్ కార్యక్రమం...

- ముఖ్య అతిధిగా పాల్గొన్న డీఎస్పీ అబ్దుల్ రెహమాన్
- ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి
- అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు శ్వేత మానస...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,**రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమం అరివ్–ఆలివ్ –2026 కార్యక్రమంలో భాగంగా జీఎం ఆఫీస్ ప్రక్కన టూ టౌన్ సిఐ ప్రతాప్ ఆధ్వర్యంలో లారీ అసోసియేషన్ వారితో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుత హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను



నడిపేటప్పుడు నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని డి.ఎస్.పి విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు.ఈ సందర్భంగా డ్రైవర్ల అందరితో ప్రతిజ్ఞ చేపించినారు.ఈ కార్యక్రమంలో సిఐ ప్రతాప్ ఎస్సైలు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్వేత మానస పోలీస్ సిబ్బంది లారీ అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ లారీ ఓనర్లు డ్రైవర్లు క్లీనర్లు పాల్గొన్నారు

# ఇంజమూరి రాములు గారి కుటుంబాన్ని పరామర్శించిన లింగరాజు పల్లి సర్పంచ్ బి ఆర్ఎస్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు



**సి కె న్యూస్ రిపోర్టర్ శైక్ అజీజ్:**ఇటీవలే గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ స్వర్గస్తులైనటువంటి ఇంజమూరి రాములు గారి కుటుంబ సభ్యులను కలిసిన ఆత్మకూర్(ఎ) మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లింగరాజు పల్లి గ్రామ సర్పంచ్, వైయస్సార్ ఫౌండేషన్ అధినేత, యెర్ర సోమిరెడ్డి గారు వారి కుటుంబాన్ని పరమర్శించి వారికి మనోధైర్యాన్ని అందించి (10,000/- రూపాయలు) ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన వారు: ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి,

దీ=వా పార్టీ వార్డ్ మెంబర్స్: ఎడ్ల యకమ్మ,కావటి మల్లేష్, దుర్గం మల్లేష్

గ్రామ పెద్దలు: కావటి స్వామి, ఎర్ర లింగారెడ్డి, మెట్టు కృష్ణ రెడ్డి, మరియు పడకంటి వెంకటయ్య, మల్లేపల్లి శంకర్, ఎడ్లకాడి కాశి, ఇంజమూరి నాగరాజ్, భూషి మహేష్, భూషి శివ, తదితరులు పాల్గొన్నారు

# క్రీడల నుంచి సామాజిక చైతన్యానికి "సేవ్ భద్రాచలం యూత్" బైక్ ర్యాలీ.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,**స్వామి వివేకానంద జయంతి (నేషనల్ యూత్ డే) సందర్భంగా భద్రాచలం పట్టణంలో ఇటీవల నిర్వహించిన అవుట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ద్వారా యువతను క్రీడల వైపు ప్రోత్సహించిన భద్రాచలం బ్యాడ్మింటన్ క్లబ్ ( బి బి సీ)మరియు డిపో యూత్, అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ సామాజిక అవగాహన కార్యక్రమంగా "సేవ్ భద్రాచలం యూత్" బైక్ ర్యాలీని నిర్వహించారు.

బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో యువత చూపిన క్రీడా ఉత్సాహం, క్రమశిక్షణ, ఐక్యతను సమాజ ప్రయోజనాల కోసం ఉపయోగించాలనే ఉద్దేశంతో ఈ ర్యాలీని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. పోలీసు శాఖ సమన్వయంతో భద్రాచలం పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా సాగింది.


ఈ సందర్భంగా యువత మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రీడలు చదువు సేవ అనే మూడు అంశాలతో జీవన లక్ష్యాన్ని నిర్మించుకోవాలని ప్రజలకు సందేశం ఇచ్చారు. టోర్నమెంట్ ద్వారా యువతలో ఏర్పడిన సానుకూల మార్పు సమాజ అవగాహన కార్యక్రమాల ద్వారా మరింత బలపడాలని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు ఎస్ఐలు సతీష్ , శ్యామ్ ప్రసాద్ , ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి పాల్గొని యువత చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను అభినందించారు.

అలాగే కాంగ్రెస్ మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు , పట్టణ పుర ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్ , భద్రాచలం రోటరీ క్లబ్ అధ్యక్షురాలు వరలక్ష్మి, బత్తుల సాంబయ్య, రాంమోహన్ రెడ్డి, బొల్లి పృథ్వీరాజ్ పాల్గొని యువతకు తమ మద్దతు తెలిపారు.

ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో భద్రాచలం బ్యాడ్మింటన్ క్లబ్ మరియు డిపో యూత్ ప్రతినిధులు కుంజా సంతోష్, పండా అమృతరావు (అంబు), తాళ్ళ రమేష్, తాళ్ళ నాగరాజు, బోళ్ళ కృష్ణ, మణి, శంకర్, బత్తుల రమేష్, అనిల్, శాంత కుమార్, నరేందర్, బాలు, విజయ్, మల్లి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# బస్సులను పునరుద్ధరించాలని సర్పంచుల వినతి



**సి కె న్యూస్ రిపోర్టర్ ఆత్మకూర్ యం శైక్ అజీజ్:**ఆత్మకూరు(ఎం):

మోత్కూరు నుండి పనకబండ, పుల్లాయిగూడెం,కూరెళ్ళ గ్రామాల మీదుగా హైదరాబాద్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరుతూ సర్పంచులు యాదగిరిగుట్ట డిపో అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలియజేశారు. ఇట్టి విషయంపై డిపో మేనేజర్,అసిస్టెంట్ మేనేజర్ స్పందించి సమ్మక్క సారక్క జాతర అనంతరం బస్సులు నడిపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పనకబండ,పుల్లయిగూడెం,కూరెళ్ళ,తుక్కపురం గ్రామాల సర్పంచులు, రేణుక, రామలింగయ్య,ముత్తమ్మ, శ్రావణి మాజీ సర్పంచులు భాషబోయిన ఉప్పలయ్య, ఉప్పల మచ్చ గిరి భాష బోయిన బుగ్గయ్య జిట్ట నాగరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఫోటోతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్ ముద్రించినటువంటి



**నూతన సంవత్సరం క్యాలెండర్ తిమ్మినేనిపాలెం గ్రామంలో ఆవిష్కరణ.**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఫోటోతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ మడిపల్లి భాస్కర్ గౌడ్ ముద్రించినటువంటి నూతన సంవత్సర క్యాలెండర్ ను తిమ్మినేనిపాలెం గ్రామంలో ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ అబ్దుల్ నబీ సొసైటీ మాజీ డైరెక్టర్ ఆళ్ల శ్రీనివాసరావు గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కంచుమర్తి నరేష్ బాబు బీసీ సెల్ అధ్యక్షులు బద్రి నాగేశ్వరావు ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్మ కోటేశ్వరావు గారు మాజీ వార్డ్ నెంబర్ ఎస్.కె నాగుల మీరా బద్రి వెంకటేశ్వర్లు దేశిన్ని నాగరాజు గోద బాబు కొమ్ము రవి కొమ్ము సైదులు కంచర్ల గోపి ఎస్ కే జాన్ పాషా ఎస్.కె మూలాస తెల్ల గొర్ల హరీష్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అధైర్య పడవద్దు అండగా ఉంటాం ..సర్పంచ్ పర్చ రామచంద్ర రావు.





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**చింతకాని మండలం చిన్నమండవ గ్రామానికీ చెందిన కాసిమాల వెంకటి మేరమ్మ దంపతులు ఖమ్మంలోని శ్రీ శ్రీ సర్కిల్ వద్ద ఆక్సిడెంట్ కావడం జరిగింది .. ఈ సందర్భంగా
చిన్నమండవ గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్ర రావు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వెంకటి దంపతులను పరామర్శించి అధైర్య పడవద్దు అండగా ఉంటామని అన్నారు.. చికిత్స అందుతున్న వివరాలు తెలుసుకొని వైద్యం మంచిగా అందేలా చూడాలని డాక్టర్ కి తెలియజేశారు..ఈ కార్యక్రమంలో తుపాకుల లక్ష్మీనారాయణ, గంటేల స్వామి దాస్,రాచకొండ అంజయ్య యలమంద పాల్గొన్నారు..

## నాగులవంచ గ్రామ ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి

- 21/01/2026 (బుధవారం)
- స్థలం: నాగులవంచ పోస్టాఫీసు
- నాగులవంచ పోస్టాఫీసు నందు చిన్న మొత్తాల పొదుపు మేళా నిర్వహించబడుతుంది.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఈ కార్యక్రమానికి సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్స్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్స్, మెయిల్ ఓవర్సీర్, పోస్టల్ పేమెంట్ బ్యాంక్ అధికారులు హాజరవుతారు. ఈ మేళాలో అందుబాటులో ఉన్న పథకాలు:
గ్రామీణ తపాలా జీవిత బీమా ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ జీవిత బీమా
రికరింగ్ డిపాజిట్లు (=ణ)
సుకన్య సమృద్ధి యోజన (ఆడపిల్లల పథకం 10 సంవత్సరాల లోపు)
నెలనెలా పొదుపు పథకాలు
టాటా ాా×+ ప్రమాద భీమ రూ. 10 లక్షలు మరియు రూ. 15 లక్షలు
వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ)
(ఎదీ-+ =ూవీ + కరువు పనుల ఖాతాలు)
ఈ మేళా ఒక్కరోజు మాత్రమే జరుగుతుంది.
కావున నాగులవంచ గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది.
నాగులవంచ పోస్టాఫీసు

## మనం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో సురేష్ బాబు..



**తల్లాడ జనవరి20 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** మనం దినపత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను తల్లాడ తహశీల్దార్ టీ. కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో ఏనుగు సురేష్ బాబు ఆవిష్కరించారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో వారు లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిత్యం వార్తల సేకరణలో ముందుంటున్న మనం దినపత్రిక యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మనం రిపోర్టర్ గొర్ల బాబురావు, సీనియర్ జర్నలిస్టులు ఎండి బహదూర్, గుడిపల్లి నారాయణ, మోదుగు జయరాజ్, కాంపాటి రవి, ఏపూరి రాజారావు, ఎక్కిరాల శ్రీను, సీనియర్ నాయకులు తాతా భాస్కర్ రావు, రావుల గోపి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో 'సైట్ విజిట్' దందాపై సమగ్ర విచారణ చేపట్టాలి.

- కాంగ్రెస్ సర్కార్ 'గోల్డెన్ డక్'..
- టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి 20,** కొత్తగూడెం సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి బొగ్గు గనుల్లో వేల కోట్ల దోపిడీ సింగరేణి సంస్థను ఇప్పుడు దొంగలు కాదు, 'గజదొంగలు' పడి దోచుకుంటున్నారని టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ఆరోపించారు. టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో సైట్ విజిట్ దందాకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. ఇది కాంగ్రెస్ సర్కార్ కు గోల్డెన్ డక్ గా మారిందని విమర్శించారు.ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన 'సైట్ విజిట్ సర్టిఫికేట్' క్లాజ్ ఇప్పుడు దేశీయ బొగ్గు పరిశ్రమలోనే అతిపెద్ద కుంభకోణానికి కేంద్ర బిందువుగా మారిందని వ్యాఖ్యానించారు.ఇది కేవలం ఒక నిబంధన కాదని, తమకు కావాల్సిన వారికి కాంట్రాక్టులు కట్టబెట్టేందుకు గీసిన ఒక 'మాస్టర్ స్కెచ్' మాత్రమేనన్నారు. సాధారణంగా ఓపెన్ కాస్ట్ గనుల్లో మట్టి తొలగింపు పనులకు టెండర్లు పిలిచినప్పుడు సాంకేతిక, ఆర్థిక అర్హతలే ప్రామాణికంగా ఉంటాయన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం రామగుండం ఓసీపీ నుంచి మొదలుపెట్టి, నైనీ ఎండిఓ టెండర్, తాజాగా మణుగూరు పీకే ఓసీపీ వరకు ప్రతి చోటా ఈ 'సైట్ విజిట్ సర్టిఫికేట్' క్లాజును అస్త్రంగా వాడుకుంటోందని ఆరోపించారు. నిబంధనల ప్రకారం టెండర్ వేసే కంపెనీ ప్రతినిధి ముందుగా గనిని సందర్శించి, అక్కడి అధికారుల నుంచి సర్టిఫికేట్ పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అసలు తిరకాసు ఏమిటంటే ఏ కంపెనీకి సర్టిఫికేట్ ఇవ్వాలి, ఎవరికి ఇవ్వకూడదు అనేది పూర్తిగా అధికారుల (లేదా వారి వెనుక ఉన్న రాజకీయ నేతల) చేతుల్లోనే ఉంటుందని వివరించారు. కాంగ్రెస్ నేతలకుగోల్డెన్ డక్ గా మారిందని ఆరోపించారు.తమకు 'నజరానాలు' అర్పించిన కంపెనీలకే గేట్ పాస్ ఇచ్చి, మిగిలిన హేమాహేమీ కంపెనీలను టెండర్ ప్రక్రియ నుంచే తప్పిస్తున్నారని విమర్శించారు. అందుకే దీనిని కాంగ్రెస్ నేతల 'గోల్డెన్ డక్' గా అభివర్ణించక తప్పదన్నారు.
నైనీ ఎండిఓ టెండర్ విషయంలోకాంగ్రెస్ గ్రూపుల మధ్య 'వాటాల' యుద్ధంగా మారిందని ఆరోపించారు.ఒడిశాలోని నైనీ బొగ్గు గని ఎండిఓ టెండర్ వ్యవహారం కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలను రోడ్డున పడేసిందని వ్యాఖ్యానించారు.ముఠా తగాదాలుగా మారిఈ వేల కోట్ల కాంట్రాక్టును తమ అనుచరులకు ఇప్పించుకునే క్రమంలో ఇద్దరు కీలక మంత్రుల వర్గాల మధ్య తీవ్రస్థాయిలో పోటీ నెలకొందని ఆరోపించారు.ఫియాస్కో లో ఒక వర్గం చక్రం తిప్పాలని చూస్తే, వాటా దక్కని మరో వర్గం ఈ స్కామ్ను బయటపెట్టిందన్న సమాచారం బహిరంగంగానే వినిపిస్తుందన్నారు. ఈ ' ఎండిఓ టెండర్ ' గొడవ కారణంగానే చివరకు ప్రభుత్వం దిగివచ్చి టెండర్లను రద్దు చేయాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు.బీజేపీ మౌనం వెనుక లోపాయికారీ ఒప్పందమా? ఉందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో ఏ చిన్న అవకాశం దొరికినా విరుచుకుపడే బీజేపీ, ఇంతటి భారీ కుంభకోణంపై ఎందుకు మౌనంగా ఉందనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉందన్నారు.
బీజేపీకి కూడా ఇందులో భాగమేమైనా ఉందా అని ఆయన తన అనుమానాన్ని వ్యక్తం చేశారు.సింగరేణిలో జరుగుతున్న ఈ దోపిడీలో బీజేపీకి కూడా వాటాలు అందుతున్నాయా? లేక ఢిల్లీ స్థాయిలో పెద్దల ఒప్పందాలు ఏమైనా జరిగాయా? అని కార్మిక సంఘాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ పరిధిలో ఉన్న అంశం కావడంతో బీజేపీ మౌనం అనేక అనుమానాలకు తావిస్తోందని వ్యాఖ్యానించారు. ఈ విషయంపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని, సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కుంభకోణం తీవ్రత దృష్ట్యా ప్రతిపక్షాలు, విశ్లేషకులు పలు విధాలుగా ప్రశ్నలు ప్రభుత్వం ముందు ఉంచాయన్నారు. శ్వేతపత్రం ఇవ్వాలని, రామగుండం నుంచి మనుగూరు వరకు జరిగిన 4-5 ప్రధాన టెండర్లలో ఎవరెవరికి 'సైట్ విజిట్ సర్టిఫికేట్' ఇచ్చారో సింగరేణి మేనేజ్మెంట్ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
సిబిఐ,/సిట్ దర్యాప్తుచే దర్యాప్తు చేపట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వేసే సిట్ పై నమ్మకం లేదని, కేంద్ర సంస్థ అయిన సిబిఐ లేదా హైకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, టెండర్ల నిబంధనలను మార్చిన అధికారులు, వారిని ప్రభావితం చేసిన రాజకీయ నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రయ్య, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య,సెంట్రల్ కమిటీ సభ్యులు బోరింగ్ శంకర్,అరుణ్ పిట్ సెక్రటరీ సూరజ్, వెంకటేశ్వర్లు,రాంబాబు,అమరేందర్,అనుదీప్,రాజేష్,అన్వార్, లక్ష్మయ్య,పాల్గొన్నారు.

## డ్రైనేజి సమస్య కి తాత్కాలిక పరిష్కారం

**సి కె న్యూస్ రిపోర్టర్ ఆత్మకూర్ యం శైక్ అజీజ్:** రాంనగర్ కాలనీ లోని 10,11 వ వార్డులలో ప్రధాన డ్రైనేజి లలో మట్టి పేరుకొని పోయి డ్రైనేజీ సమస్య ఏర్పడింది, 11 వ వార్డు మెంబర్ రంగ సంధ్య రాణి శ్రీను గౌడ్ గారు సర్పంచ్ గారి దృష్టికి తీసుకోని పోవడం జరిగింది. వారు స్పందించి ఈరోజు గ్రామ పంచాయతీ సిబ్బంది కి చెప్పి దగ్గర ఉండి డ్రైనేజి కి తాత్కాలిక పరిష్కారం చూపడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్,వార్డు సభ్యులు ఎలగందుల సైదులు, బూడిద శేఖర్,



రంగ శ్రీను, తవిటి రాజు, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు

## ఇన్సూరెన్స్ పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి..




ఖమ్మం డిసిసిబి నాబార్డు డిడియం సుజిత్ కుమార్ ..

**తల్లాడ జనవరి 20 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**జిల్లా సహకార సొసైటీ బ్యాంక్ కల్పిస్తున్న ఇన్సూరెన్స్ పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం డిసిసిబి నాబార్డు డిడిఎం సుజిత్ కుమార్ సూచించారు. మంగళవారం
తల్లాడ డిసిసిబి బ్యాంకు ఎదుట ఇన్సూరెన్స్ లు, లావాదేవీలపై ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, రూపే కార్డుల గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ ఇన్సూరెన్స్ లు చేరటం ద్వారా ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబ సభ్యులకి ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ డిసిసిబి మేనేజర్ కవిత, అసిస్టెంట్ మేనేజర్ ఉషా, ఎఫ్ ఎల్ సి మురళి మోహన్ రావు, మహిళలు పాల్గొన్నారు.

## పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి.

**తల్లాడ జనవరి 20 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**జనవరి 23 ,24 ,25 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని (పి.డి.ఎస్.యు) జిల్లా సహాయకార్యదర్శి గాజుల శశికిరణ్ , అన్నారు.
తల్లాడ మండలం లో క్రీస్తుజ్యోతి జూనియర్ కళాశాలలో లోని (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 దశాబ్దాలుగా తెలుగు నాట విద్యార్థి సమరశీలోధ్యమానికి సంకేతంగా నిలిచింది. ఎందరికో చైతన్యపు బాటను విజ్ఞాన కాంతిని,సమస్యల పై పోరాడే జీవితాన్ని అందించిన సంస్థ. హాస్టల్ సమస్యల నుంచి యూనివర్సిటీల సమస్యల దాకా,హై స్కూల్ అంశాల నుంచి వృత్తి విద్య కళాశాల దాకా ఎన్నో పోరాటాలు చేసి,ఎన్నో విజయాలు సాధించింది. అవినీతిని నిలదీసింది. ప్రభుత్వాలను నిగ్గ దీసింది. ప్రశ్నించింది. విద్య రంగాన్ని శాస్త్రీయ,విజ్ఞాన వెలుగులు అందించాలని, విద్యార్థులు సమాజంతో అనుబంధనంగా జీవించాలనే లక్ష్యంతో పనిచేసింది.
పి డి ఎస్ యు సంస్థ తన 23వ రాష్ట్ర మహాసభలను ఖమ్మంలో 2026 జనవరి 23 24 25 తేదీలలో జరుపుకోబోతుంది. ఈ సభలో ఒక చరిత్రక నేపథ్యంలో జరుగుతున్నాయి. విద్యార్థి లోకం, ప్రజాస్వామిక వాదులు ఈ సభలను విజయవంతం చేసే కృషిలో పాల్గొనాలని కోరుతున్నాం. తరగతి గదే సమాజపు గవక్షం – రేపటి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే తీరని, వెలుగు పూజలను, మేదో వికాసాన్ని అందించే ఒక ప్రయోగషాల అలాంటి తరగతి గదిని నేటి పాలకులు విజ్ఞాన బండగారంలో మతోన్మాద విషయాన్ని కులోన్మాదా కుళ్లును, ఇరుకు మనస్తత్వాన్ని కారకు కాసాయి తనన్ని, వినియోగదారి సంస్కృతిని, నూరిపోయడానికి కొత్త కొత్త ప్రణాళికలు రచిస్తున్నారు. నూతన విద్యా విధానం పేరుతో చరిత్రనే వెనుకకు తిప్పే పాఠ్యాంశాలను చెప్పిస్తున్నారు. పెట్టుబడి పని ముట్టుగా తయారు చేయడానికి పూనుకుంటున్నారు. చరిత్రను వక్రీకరిస్తూ, విషాన్ని, ప్రజల మధ్య విభజనను ఒక పతాకం ప్రకారం నూరిపోసే యత్నం చేస్తున్నారు. అందుకే ాణాఖ విద్యార్థి లోకాన్ని ఆ సమత, మమతల, విజ్ఞాన,వికాస, చైతన్య,వెలుగుల వైపు నడిపించాలని కృషి చేస్తున్నది. అందులో భాగంగానే తన ఉద్యమాలను,కర్తవ్యాలను నెమరు వేసుకుని, మరిన్ని సమాజా, విద్యారంగా భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకునేందుకు ఈ మహాసభలను జరుపుకుంటున్నది.విద్యార్థి లోకం,విద్యారంగా మేధావులు పాల్గొని,విజయవంతం చేయాలని కోరుతున్నది.
ఈ కార్యక్రమంలో ాణాఖ నాయకులు ఝాన్సీ, అంకిత, శిరీష , తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.




## CM CUP 2025-26
## చింతకాని మండలం క్రీడా పోటీలు.

చీశీవ క్రీడా కారులు తప్పకుండ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రాగలరు







**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**కోడుమూరుక్లస్టర్ ఇంచార్జ్ ఎష్ట్ర కృష్ణయ్యాణకోడుమూరు 1.కోడుమూరు
2.బస్వాపురం
3. రామ కృష్ణా పురం 4నాగిలిగొండ. 5కోమట్ల గూడెం. 6రాఘవాపురం. 7వందనం. ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడా కారులకు 23/01/2026న్గాూ కోడుమూరు క్రీడా ప్రాంగణం నందు ఉదయం 9గంటలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, మరియు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది ×× లచ్చ గూడెం క్లస్టర్ ఇంచార్జ్ +.వెంకట్ ాణ లచ్చ గూడెం 1 లచ్చ గూడెం. 2నేరడ. 3చింతకాని. 4రేపల్లెవాడ 5ప్రొద్దుటూరు. 6పాతర్ల పాడు 7.నర్సింహా పురం....2ూ/01/2026న్గాూ లచ్చ గూడెం క్రీడా ప్రాంగణం నందు ఉదయం 9గంటలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, మరియు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది ××..... ××× పందిళ్ళ పల్లి క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణా రావు ాణ పందిళ్ళ పల్లి 1గాంధీనగర్, 2పందిళ్ళ పల్లి, 3బొప్పారం, 4 అనంతసాగర్ 5 జగన్నాథపురం, 6 మతికేపల్లి నామవరం..... నేడు 21/01/2026న గాూ పందిళ్ళ పల్లి క్రీడా ప్రాంగణం నందు ఉదయం 9గంటలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, మరియు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది ××.......... ×ు నాగులవంచ క్లస్టర్ ఇంచార్జ్ +. నాగేశ్వరావు ాణ ప్రొద్దుటూరు 1నాగులవంచ, 2రైల్వే కాలనీ, 3తీర్లపురం, 4తిమ్మినేని పాలెం, 5సీతంపేట, 6చిన్న మండవ....... 22/01/2026న +ూ నాగులవంచ క్రీడా ప్రాంగణం నందు ఉదయం 9గంటలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, మరియు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది కావునా ఆయా క్లస్టర్ పరిధి లో గల గ్రామ సర్పంచ్ లు, సెక్రటరీలుమరియు క్రీడా కారులు, క్రీడాభిమానులు, అధికారులుఅందరు పాల్గొని క్రీడా పోటీలను జయప్రదం చేయగలరు ××)లినోట్ ఆటల్లో పాల్గొనే క్రీడా కారులు తప్పకుండ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రాగలరు
కస్టర్ స్థాయి ఎఎ ఎబజూ ఆటల పోటీలు మరియు సెలక్షన్స్ ఈ నెల 22వ తేదీలోపు పూర్తి చేయవలసిన భాద్యత మనందరిది.దీనికి గాను ఆయా పంచాయతీ సర్పంచ్ మరియు పంచాయతీ సెక్రటరీ.కు తెలియజేయనది ఏమనగా ఇంకా ఎవరైనా రిజిస్టర్ చేసుకొని క్రీడాకారులు ఈ నెల 20వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని తయారుగా ఉండాలి. తరువాత జరిగే క్లస్టర్ స్థాయి పోటీలకు హాజరు కాగలరనీ ఎజూఎశీ తెలిపారు...కావునా అందరు సహకరించగలరుఏఎజూఎశీ చింతకాని

## సీఎం కప్ క్రీడా పోటీలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లవరం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్



**తల్లాడ, జనవరి 20 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** బితల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో లూర్దు మాత హై స్కూల్ నందు జరుగుతున్న కస్టర్ స్థాయి సీఎం కప్ ఆటల పోటీల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తల్లాడ మండలం మల్లవరం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకి ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మల్లవరం గ్రామపంచాయతీ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థి విద్యార్థులకు ఆటలు కూడా చాలా విధంగా ఉపయోగపడతాయని విద్యారంగం తో పాటు స్పోర్ట్స్ కోటాలో కూడా చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగాలు సాదించుకోవచ్చని విద్యార్థులు అంతా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మల్లవరం సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య అంజయ్య, యూనివర్సల్ పిటి నాగేశ్వరరావు, లూర్దు మాత హై స్కూల్ పిటి చలపతి , విద్యార్థులు పాల్గొన్నారు.

## జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పూర్తి స్థాయి చర్యలు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సురక్షిత డ్రైవింగ్ తో రహదారి ప్రమాదాలను నివారించవచ్చు
- ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి
- కలెక్టరేట్ లో రోడ్డు భద్రత కమిటీ చర్యల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -21:** జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే 30 జంక్షన్ ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు జంక్షన్ లు, ప్రధాన రహదారులపై జరిగే ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత కమిటీ చేపట్టిన చర్యల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 30 జంక్షన్ లలో 50 శాతం పైగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామని, జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా ప్రమాణాలు చేపడితే ప్రమాదాలు నియంత్రించవచ్చని అన్నారు. 30 జంక్షన్ల వద్ద వాహనాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రిప్స్, లేన్ మార్కింగ్, రాత్రి వేళల్లో సరిగ్గా కనిపించేందుకు ఏర్పాట్లు, ఆక్రమణల తొలగింపు, జీబ్రా క్రాసింగ్, సైన్ బోర్డ్స్, బ్లింకర్స్ ఏర్పాటు వంటి చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో 30 జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడం ప్రాధాన్యతగా తీసుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఒక వ్యక్తి చనిపోతే ఒక కుటుంబం తీవ్రంగా ప్రభావితం అవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టి జంక్షన్ ల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, నేషనల్ హైవే ఇఇ యుగంధర్, పిడి దివ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులాల ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వసతి సౌకర్యంతో కూడిన ఉచిత నాణ్యమైన విద్య ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టరేట్ నందు మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి - 21 :** జిల్లా మైనార్టీ గురుకుల పాఠశాలల ప్రవేశాల కోసం, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరాలనుకునే వారు వెంటనే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు.

తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (ు+వీ=జు×ూ) ఆధ్వర్యంలో 202627 విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో గురుకుల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అర్హత కలిగిన మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అడ్మిషన్ల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడుతుందని అన్నారు.

ఇంటర్మీడియట్ తో పాటు, 6, 7, 8 తరగతుల్లో ఉన్న బ్యాక్ లాగ్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ అడ్మిషన్లకు సంబంధించి గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.డి. ముజాహిద్, తెలంగాణ మైనారిటీ విద్యాసంస్థల ప్రాంతీయ కో ఆర్డినేటర్ ఎం.జె. అరుణ కుమారి, గురుకుల పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలలో రీ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేయాలి.. సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -21:** ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలలో రీ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని సిసిఎల్ఎ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), సర్వే ల్యాండ్ అధికారులతో భూభారతి గ్రామాల రి సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ కమిషనర్ మాట్లాడుతూ, జిల్లాల వారీగా రీ సర్వేకు ఎంపికైన గ్రామాలలో ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లైసెన్స్డ్ సర్వేయర్లను ఆయా మండలాలకు కేటాయించాలని, 2వ గెజిట్ నోటిఫికేషన్ జారీ అనంతరం పూర్తి శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేపట్టాలని, 22ఎ జాబితాను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలకు ఇప్పటివరకు 3500మంది లైసెన్స్ సర్వేయర్లను కేటాయించినట్లు, ఈ నెలలో మరో 2000 మందిని కేటాయించనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నక్షాలు లేని ములుగుమాడు గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని సర్వే ప్రక్రియ చేసినట్లు తెలిపారు. 2వ గెజిట్ నోటిఫికేషన్ జారీ తర్వాత కార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, లైసెన్స్డ్ సర్వేయర్లను మండలాల వారీగా కేటాయించి సమన్వయం చేసుకుంటామని తెలిపారు.

22 ఎ నిషేధిత భూముల జాబితాను సిసిఎల్ఎ కు అందించడం జరుగుతుందని తెలిపారు. అవసరమున్న చోట సబ్ రిజిస్ట్రార్, రెవెన్యూ కార్యాలయ నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. భూ భారతి ఎన్ని స్లాట్ బుకింగ్ అయ్యాయి, ఎన్ని పూర్తి చేసినవి రోజువారీ నివేదిక సమర్పించాలన్నారు. స్లాట్ బుకింగ్ ప్రకారం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ కార్యాలయాలకు కావాల్సిన కంప్యూటర్ లు, ప్రింటర్ల సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎం. రాజేందర్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం మండల తహశీల్దార్లు సైదులు, శ్వేత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి దేవి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి....







ఆలయ అభివృద్ధికి 5 లక్షల విరాళం అందజేసిన ఎమ్మెల్యే...
చౌడేశ్వరి మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి....

**పెబ్బేరు జనవరి20 (సి కే న్యూస్)** పెబ్బేరు పట్టణంలో చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న వేడుకల్లో భాగంగా మంగళవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చౌడేశ్వరి తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అన్నారు. పట్టణంలో భక్తి ఆధ్యాత్మికత వివిధ భక్తి కళారూపాలు,తమ మనస్సుకు ఎంతో ఆహ్లాదాన్ని ఎంతో భక్తితత్వాన్ని కలిగించాయని అన్నారు. 300 సంవత్సరాల క్రితమే పెబ్బేరు పట్టణానికి గుర్తింపు ఉందని గొప్ప చరిత్ర గల పట్టణం పెబ్బేరు పట్టణమేనని అన్నారు. తదనంతరం ఆలయ అభివృద్ధి కోసం 5లక్షల రూపాయలు విరాళాన్ని అందజేశారు.

బండలాగుడు పోటీల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే...

వేణుగోపాల స్వామి రథోత్సవం సందర్భంగా పెబ్బేరు పట్టణం చెలిమిల్లలో నిర్వహించిన అంతర్రాష్ట్ర వృషభరాజ బండలాగుడి పోటీల కార్యక్రమంలో పాల్గొని ఉదయం మొదటి పోటీని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో వృషభరాజ బండలాగుడు పోటీలు ఎంతో ఉత్సాహంగా కొనసాగుతాయని ప్రత్యేక శ్రద్ధతో వృషభ రాజుల పోషణ చేస్తున్న వారందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. పోటీలలో గెలుపు ఓటములు సహజమని ఎవరు ఎలాంటి నిరుత్సాహానికి గురి కాకుండా ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు

ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, రాములు యాదవ్, శ్రీరంగాపురం వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిచర్ల శ్రీహరి నాగరాజు, జైపాల్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే అజెండాగా కూటమి పాలన



- గత ఐదేళ్లు రోడ్ల పై గుంతలు కూడా పూడ్చలేదు.
- కూటమి రాగానే పక్కా రోడ్లు నిర్మిస్తున్నాం.
- మేం అభివృద్ధి కై పరితపిస్తుంటే.. జగన్ అరాచకానికి కుట్ర చేస్తున్నాడు.
- మాడుగుల నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కొల్లు రవీంద్ర

**మాడుగుల, (సి కే న్యూస్), జనవరి 20:** రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనుక్షణం పని చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా, మాడుగుల నియోజకవర్గం, కె.కోటపాడు మండలం, కింతాడ గ్రామంలో రూ.20 లక్షల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, సీసీ కాలువలకు శంకుస్థాపన చేశారు. గొండుపాలెం నుండి రంగలినాయుడుపాలెం వరకు రూ.1.68 కోట్ల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. తెలుగు వారికి ఈ స్థాయి గుర్తింపు తీసుకొచ్చినా, బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా అవకాశాలు కల్పించినా, అది అన్న ఎన్టీఆర్ చలవే అన్నారు. దేశంలో తొలిసారిగా సంక్షేమ పథకాలకు అంకురార్పణ చేసిన ఘనత ఎన్టీఆర్ దే, జనతా వస్త్రాలు, రూ.2 కే కిలో బియ్యం, పక్కా గృహాలు వంటి అనేక పథకాలకు శ్రీకారం చుట్టారు. తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి గుర్తింపు తీసుకొస్తే.. తెలుగు వారి ఆత్మవిశ్వాసం నినాదంతో చంద్రబాబు నాయుడు మన ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేశారు. దేశ విదేశాల్లో మన పిల్లల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పారు. అభివృద్ధి అనే పదాన్ని మరో మెట్టు పైకి ఎక్కించారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీని అభివృద్ధి పథంలో నడిపించారు. అమరావతి పోలవరం పనుల్ని పరుగులు పెట్టించారు. అలాంటి సమయంలో ప్రభుత్వం మారిపోవడంతో రాష్ట్ర అభివృద్ధి ఒక్కసారిగా కుదేలు అయిపోయిందన్నారు. గత ఐదేళ్లు రాష్ట్రంలో అభివృద్ధిని నాశనం చేయడంతో పాటుగా, నోరెత్తి మాట్లాడాలంటేనే భయపడాల్సిన పరిస్థితి కల్పించారు. ప్రశ్నించే వారి పై తప్పుడు కేసులు పెట్టి వేధించారు. అరెస్టులు చేయించారు. తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తున్నారన్న కక్షతో బీసీ వర్గాల పై తప్పుడు కేసులు పెట్టి వేధించారు. బీసీ వర్గాలను పార్టీకి దూరం చేయాలని కుట్రలు చేశారు. అచ్చెన్నాయుడు, అయ్యన్న పాత్రుడు సహా రాష్ట్రం లోని కీలక మైన బీసీ నేతల పై కేసులు పెట్టి అవస్థలపాలు చేశారు. తోట చంద్రయ్య, అమర్నాథ్ గౌడ్ లాంటి అనేక మందిని అత్యంత కిరాతకంగా చంపారు. అయినప్పటికీ బీసీలంటే బలహీన వర్గాలు కాదు, పిడికిలి బిగించి పోరాడే వర్గాలని, వైసీపీ అరాచకాల పై పోరాడాం, చంద్రబాబు పై కూడా తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టారన్నారు. తోడుగా నిలిచిన పవన్ కల్యాణ్ ని ఇబ్బంది పెట్టారు. వారి అరాచకాల పై విసిగిపోయిన ప్రజలు ఏకంగా 94 శాతం సీట్లతో గెలిపించారు.

గత ఐదేళ్లు ఆస్తుల తాకట్టు, అమ్మకాలు తప్ప సాధించిదేమీ లేదు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చేనాటికి అప్పులు, ఆర్థిక ఇబ్బందులు తప్ప మరేమీ లేవు. అయినప్పటికీ ప్రజలకు మేలు చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. ఏడాదిన్నర కాలం లోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఒకటో తేదీనే పెన్షన్లు అందిస్తున్నాం, హామీ మేరకు రూ.4,000 పెన్షన్ అందిస్తున్నాం. దివ్యాంగులకు రూ.6,000, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు అందిస్తూ ఏడాదిన్నర కాలంలో పెన్షన్ల కోసం రూ.50 వేల కోట్లు ఖర్చు చేశాం. ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు వంటి పథకాలన్నీ సక్రమంగా అమలు చేశాం అన్నారు. వీటితో పాటుగా రాష్ట్రం లోని ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. హామీ మేరకు 16 వేల డీఎస్సీ పోస్టులు భర్తీ చేశాం. విశాఖ కేంద్రంగా నిర్వహించిన పెట్టు బడిదారుల సదస్సులో రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాం. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో ఏపీలోనే 25 శాతం ఆకర్షించడం మన ముఖ్యమంత్రి పనితీరుకు నిదర్శనం. ఇప్పుడు కూడా దావోస్ వెళ్లి పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గూగుల్ ఏపీకి తీసుకొచ్చాం. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్త ఉండాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ఉత్తరాంధ్ర వరకు సాగునీరు అందించబోతున్నాం. విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకున్నాం. భోగాపురం విమానాశ్రయాన్ని జూన్ నాటికి పూర్తి చేయబోతున్నాం, అన్ని ప్రాంతాలను సమంగా అభివృద్ధి చేస్తున్నాం అని కొల్లు రవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ప్రభుత్వం పై వైసీపీ నేతలు కుట్రలకు పాల్పడుతున్నారు. రాష్ట్రం లోని మెడికల్ కాలేజీలను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు నాణ్య మైన మెడికల్ విద్య, పేదలకు నాణ్య మైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పీపీపీ విధానం ప్రకటిస్తే దాని పై జగన్ రెడ్డి విమర్శిస్తున్నాడు. వ్యక్తి గతంగా జరిగే ఘటనలను కూడా ప్రభుత్వానికి ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారు. కులాలు మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి లబ్ది పొందాలని ప్రయత్నిస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఐదేళ్ల జగన్ రెడ్డి పాలన కారణంగా రాష్ట్రం 25 ఏళ్లు వెనక్కి వెళ్లింది. పరిశ్రమలు అంటే మొన్నటి వరకు మంత్రిగా ఉన్న వ్యక్తులు కోడి, గుడ్డు అంటూ గుడ్డు కథలు చెప్పారు, పెట్టుబడుల్ని తరిమేశారు.

ఐదేళ్లలో రోడ్ల పై గుంతలు కూడా పూడ్చలేదు. నేడు కూటమి అధికారంలోకి రాగానే శాశ్వత రోడ్లు నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిచ్చాం. గత ఐదేళ్లు జల్ జీవన్ మిషన్‌ను పట్టించుకోలేదు. నేడు అన్ని ఇళ్లకు తాగునీటి కుళాయి కనెక్షన్లు అందించాలని నిర్ణయించాం. ప్రజల కోసం మైనస్ 6 డిగ్రీల చలిలో కూడా పెట్టుబడుల కోసం చంద్రబాబు, నారా లోకేష్ తపిస్తున్నారు. నిన్నటి వరకు భోగాపురం విమానాశ్రయాన్ని వ్యతిరేకించిన జగన్ రెడ్డి ఇప్పుడు పూర్తవగానే క్రెడిట్ చోరీకి ఆరాటపడుతున్నాడు. నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ పై కూడా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చసిన వ్యక్తి ఎన్టీఆర్. అలాంటి ఆలోచన పై కూడా తప్పుడు ప్రచారం చేయడమంటే తెలుగు జాతిని అవమానించడమే. తెలుగు భాష పనికిరాదు అని చెప్పిన జగన్ రెడ్డి నేడు తెలుగు జాతిని కూడా అవమానిస్తున్నారు. అలాంటి అరాచక శక్తుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, కార్పొరేషన్ ఛైర్మన్ పి.వి.జి. కుమార్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇటీవల పెరుగుతున్న కొత్త అనారోగ్యం!



సోషల్ మీడియాలో నిమగ్నమైనప్పుడో, వీడియోలు స్క్రోల్ చేస్తున్నప్పుడో ఒక్కసారిగా తలతిరగడం, వికారం, తలనొప్పి వంటి సమస్యలు మీలో తలెత్తుతున్నాయా? అయితే అది సైబర్ సిక్‌నెస్ వల్ల కావచ్చు! అంటున్నారు నిపుణులు. డిజిటల్ పరికరాలను అతిగా ఉపయోగించడంవల్ల వచ్చే మోషన్ సిక్‌నెస్ రకాల్లో ఇదొకటి. మొబైల్, కంప్యూటర్, వర్చువల్ రియాలిటీ హెడ్‌సెట్ వంటివి ఉపయోగిస్తున్నప్పుడు, హెడ్‌సెట్ ధరించి వర్చువల్ ప్రపంచంలో మోషన్ (కదలిక) అనుభవిస్తున్నప్పుడు తలెత్తుతుంది. ఎందుకంటే కళ్లు వర్చువల్‌లో రన్నింగ్, ఫ్లయింగ్ వంటి కదులుతున్న దృశ్యాలను చూస్తుంటాయి. కానీ శరీరం నిజంగా స్థిరంగా ఉంటుంది. ఈ పరిస్థితి మెదడుకు విజువల్ (కళ్లు) అండ్ వెస్టిబ్యులర్ (ఇన్నర్ ఇయర్ బ్యాలెన్స్) సిగ్నల్స్ మధ్య అసమతుల్యతకు, అసమంజసత్వానికి కారణం అవుతుంది. దీనినే స్సరీ కాన్ఫ్లిక్ట్ అంటారు.నిజానికి కొవిడ్ మహమ్మారి సమయంలో లాక్ డౌన్, భౌతిక దూరం వంటి కారణాలతో రిమోట్ వర్క్, ఆన్‌లైన్ సోషలైజేషన్ పెరిగింది. దీంతో సహజంగానే స్క్రీన్ టైమ్ కూడా పెరిగింది. ఈ పరిస్థితి సైబర్ సిక్‌నెస్‌ను కూడా మరింత ఎక్కువ చేసింది. మొదట వర్చువల్ రియాలిటీలో గుర్తించబడిన ఈ సమస్య, కళ్లు చూసే విజువల్ మోషన్, శరీరం అనుభవించే స్థిరత్వం మధ్య అసమంజసత్వం వల్ల వస్తుంది. ఈ సందర్భంగా నిపుణులు కనుగొన్నారు. దీనినే సెన్సరీ కాన్ఫ్లిక్ట్ థియరీగా పేర్కొన్నారు. అయితే ఇది మరీ కొత్తదేమీ కాదు. పురాతన కాలంలో కూడా మరో రూపంలో మోషన్(కదలిక) సిక్‌నెస్ ఉండేది. ఉదాహరణకు సముద్ర అనారోగ్యం 800 ఃఅఇ నాటిది, కానీ నేటి డిజిటల్ యుగంలో ఇది సోషల్ మీడియా స్క్రోలింగ్, గేమింగ్ వంటి కార్యకలాపాల్లో కనిపిస్తోంది. ఇది నిజమైన కదలిక లేదా స్థానచలనం లేని పరిస్థితుల్లో, కళ్లు మాత్రమే వర్చువల్‌గా కదలికలను చూస్తూ ఉన్నప్పుడు మెదడు గందరగోళానికి గురవుతుంది. దీంతో తలనొప్పి, తల తిరగడం, వికారం వంటివి తలెత్తుతాయి. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లలో నిమగ్నమై పోవడం, సోషల్ మీడియాలో గంటల తరబడి గడపడం ఇందుకు కారణం అవుతున్నదని నిపుణులు చెబుతున్నారు. లాంగ్ స్క్రీన్ టైమ్, ఫాస్ట్ మూవింగ్ కంటెంట్, అలాగే మోషన్ సిక్‌నెస్ హిస్టరీ ఉన్నవారిలో ఈ సమస్య మరింత అధికం అవుతుంది.తలనొప్పి, తల తిరగడం, కళ్లు తిరగడం, కళ్లపై ఒత్తిడి లేదా అలసట, శరీరంపై చెమటలు పట్టడం, వికారం, కొన్నిసార్లు వాంతింగ్స్ అవడం వంటివి సైబర్ సిక్‌నెస్ లేదా మోషన్ సిక్‌నెస్ లక్షణాలుగా పేర్కొనవచ్చు. ఇవి స్క్రీన్ చూడటం ఆపేసిన తర్వాత కూడా కొన్ని గంటలు లేదా రోజులు కొనసాగవచ్చు. సాధారణంగా స్క్రీన్‌టైమ్ తగ్గించడం లేదా లక్షణాలు తగ్గే వరకు డిజిటల్ పరికరాలు, స్క్రీన్‌లకు దూరంగా ఉండటంవంటి నివారణ చర్యలతో సమస్యకు పరిష్కారం లభిస్తుంది. సైబర్‌సిక్‌నెస్‌కు ప్రత్యేక చికిత్స అంటూ ఏదీ లేదు. ఆన్‌లైన్‌లో లేదా సోషల్ మీడియాలో తరచుగా నిమగ్నమయ్యేవారు ప్రతీ 20 లేదా 30 నిమిషాలకు బ్రేక్ తీసుకోవాలి. లేదా 20-20-20 రూల్ ఫాలో కావాలి. అంటే ప్రతీ 20 నిమిషాలకు ఒకసారి 20 సెకన్లు బ్రేక్ తీసుకొని, 20 అడుగుల దూరంలో పరిసరాలను చూడాలి. ముఖ్యంగా స్క్రీన్ టైమ్ తగ్గించంచడం, సరైన దూరం పాటించడం, స్క్రీన్ సెట్టింగ్స్‌లో బ్రైట్‌నెస్, కాంట్రాస్ట్ తగ్గించడం, మోషన్ స్మూత్‌నెస్ పెంచడం వంటివి నివారణలో భాగమని చెప్పవచ్చు. అలాగే నీళ్లు ఎక్కువగా తాగడంవల్ల బాడీ హైడ్రేటెడ్‌గా ఉండి సిక్‌నెస్ లక్షణాల ప్రభావాన్ని తగ్గిస్తుంది.

# ఉదయాన్నే తిన్నారనుకోండి..!



శీతాకాలంలో ఎండు ఖర్జూరం తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది ఫైబర్, ఐరన్ లాంటి ముఖ్య పోషకాలతో నిండి ఉంటుంది. కీళ్ల నొప్పులు, అలసట, జలుబు లాంటి సమస్యల నుంచి ఉపశమనం అందిస్తుంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.శీతాకాలంలో ఎండు ఖర్జూరం తినొచ్చా.? లేదా.? ఇది అందరిలోనూ ఉండే ప్రశ్న. ఈ వింటర్ సీజన్‌లో ఎండు ఖర్జూరం తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు చెబుతున్నారు. ఎండు ఖర్జూరం ఎముకలను బలంగా మార్చడంతో పాటు జీర్ణక్రియను మెరుగుపరిచడంలో సహాయపడుతుంది. డ్రై ఫ్రూట్స్‌లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా చలికాలంలో కొన్ని ప్రత్యేకమైన డ్రై ఫ్రూట్స్ తీసుకుంటే శరీరానికి మరింత శక్తి, రోగనిరోధక శక్తి లభిస్తాయి. అలాంటి వాటిలో ఎండు ఖర్జూరం ఒకటి. ఎండు ఖర్జూరంలో ఫైబర్, పొటాషియం, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ బి లాంటి కీలక పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరాన్ని అనేక రకాల వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా చలికాలంలో వచ్చే ఎముకల నొప్పులు, జీర్ణ సమస్యలు, అలసట లాంటి సమస్యలకు ఎండు ఖర్జూరం మంచి ఔషధంలా పనిచేస్తుంది. చలికాలంలో చాలామందికి నడుము నొప్పి, కీళ్ల నొప్పులు ఎక్కువగా వస్తూ ఉంటాయి. ఇలాంటి సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు ఎండు ఖర్జూరం చాలా ఉపయోగపడుతుంది. రాత్రి ఒక గ్లాసు నీటిలో రెండు ఎండు ఖర్జూరాలు, ఒక చెంచా మెంతులు నానబెట్టి ఉంచి.. ఉదయం లేచిన వెంటనే ఖర్జూరాలను నమిలి తిని, ఆ నీటిని వడగట్టి తాగాలి. ఇలా కొన్ని రోజుల పాటు చేస్తే శరీరంలోని నొప్పులన్నీ క్రమంగా తగ్గుతాయి. ఎప్పుడూ అలసటగా ఉండటం, శరీరంలో శక్తి లేకపోవడం లాంటి సమస్యలు ఉంటే ఎండు ఖర్జూరం మంచి పరిష్కారం. రాత్రి పూట లేదా ఉదయం ఎండు ఖర్జూరం తినడం వల్ల శరీరానికి ఎనర్జీ వస్తుంది. అలాగే ఐరన్ అధికంగా ఉండటం వల్ల రక్తహీనత సమస్య ఉన్నవారికి ఇది ఎంతగానో ఉపయోగకరం. ఇది శరీరంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తికి సహాయపడి, రక్తహీనత లక్షణాలైన అలసటను తగ్గిస్తుంది. చలికాలంలో ఛాతిలో కఫం చేరడం, దగ్గు, జలుబు లాంటి శ్వాస సంబంధిత సమస్యలు సర్వసాధారణం. రెండు ఎండు ఖర్జూరాలను బాగా నమిలి తిని, తర్వాత కొద్దిగా గోరువెచ్చని నీరు తాగితే కఫం కరిగి బయటకు రావడంలో సహాయపడుతుంది. తద్వారా శ్వాస సంబంధిత సమస్యలు తగ్గుతాయి. ఎండు ఖర్జూరంలో ఫైబర్, మెగ్నీషియం అధికంగా ఉండటం వల్ల జీర్ణ వ్యవస్థ బలపడుతుంది. ఇది మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ లాంటి సమస్యల నుంచి ఉపశమనం అందిస్తుంది. క్రమం తప్పకుండా ఎండు ఖర్జూరం తీసుకోవడం వల్ల పేగులు ఆరోగ్యంగా పనిచేస్తాయి. హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కూడా ఎండు ఖర్జూరం కీలకపాత్ర పోషిస్తుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరిచి గుండె పనితీరును బలోపేతం చేస్తుంది. అలాగే, రోగనిరోధక శక్తిని పెంచే యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో సమృద్ధిగా ఉంటాయి. వీటి వల్ల జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధుల నుంచి శరీరం రక్షణ పొందుతుంది. చలికాలంలో ఎండు ఖర్జూరం తీసుకోవడం శరీరానికి చాలా మంచిది. రోజు పరిమిత మోతాదులో తీసుకుంటే శక్తి, ఆరోగ్యం రెండు మెరుగవుతాయి. అయితే, మధుమేహం ఉన్నవారు మాత్రం వైద్యుల సలహాతో మాత్రమే తీసుకోవడం మంచిది.



# ఏ టిఫిన్ బాక్స్ ఆరోగ్యానికి మంచిది..?

మీ ఆరోగ్యాన్ని కాపాడటానికి సరైన టిఫిన్ బాక్స్‌ను ఎంచుకోవడం ముఖ్యం. ప్లాస్టిక్ బాక్స్‌లు హానికరమైన రసాయనాలను విడుదల చేసి దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తాయి. కాబట్టి మంచి టిఫిన్ బాక్సులు ఎంచుకోవడం బెటర్. సాధారణంగా మనం ఆరోగ్యంగా ఉండాలని పోషకాలున్న ఆహారాన్ని వండుకుంటాం. కానీ ఆ ఆహారాన్ని దేనిలో తీసుకెళ్తున్నాం అనే విషయాన్ని మాత్రం పట్టించుకోం. మార్కెట్‌లో దొరికే రంగురంగుల డిజైన్లు, తక్కువ ధర చూసి మనం ఎంచుకునే టిఫిన్ బాక్స్‌లు మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా భారతీయ ఇళ్లలో ఎక్కువగా కనిపించే స్టీల్ టిఫిన్లే అత్యంత సురక్షితమైనవి. ఇవి రసాయన రహితం, మన్నికైనవి, తేలికగా ఉంటాయి. ఆహారం రుచిని, పోషకాలను ఇవి మార్చవు. వీటిని మైక్రోవేవ్‌లో పెట్టలేము. ద్రవ పదార్థాల కోసం లీక్-ప్రూఫ్ మూతలు ఉన్న వాటినే ఎంచుకోవాలి. స్కూలుకు వెళ్లే పిల్లలకు, ఆఫీసులకు వెళ్లే వారికి ఇది అత్యంత ఉత్తమమైన ఎంపిక. ఆధునిక జీవనశైలిలో గాజు టిఫిన్ల వినియోగం పెరుగుతోంది. గాజు రసాయన రహితమైనది. ఆహారం వాసన రాకుండా ఉంటుంది. ఆఫీసుల్లో నేరుగా మైక్రోవేవ్‌లో వేడి చేసుకోవడానికి ఇది వీలుగా ఉంటుంది. ఇవి బరువుగా ఉంటాయి. కింద పడితే విరిగిపోయే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా వాడగలిగే పెద్దలకు, ఆఫీసు ఉద్యోగులకు ఇది మంచిది. పాత కాలంలో ఇత్తడి పాత్రలనే వాడేవారు. దీని వెనుక శాస్త్రీయ కారణాలు ఉన్నాయి. ఇత్తడిలో ఆహారం ఉంచడం వల్ల శరీరానికి అవసరమైన ఖనిజాలు అందుతాయి. ఇది బాక్టీరియా పెరగకుండా చూస్తుంది. నిమ్మకాయ, టమోటా వంటి ఆమ్ల ఆహారాలతో ఇత్తడి ప్రతిచర్య జరుపుతుంది. అలాగే వీటిని శుభ్రం చేయడం, మెరిసేలా చూసుకోవడం కాస్త కష్టమైన పని. ఇంట్లో ఉండేవారికి, చిన్న ప్రయాణాలు చేసే వారికి ఇది అనుకూలం. చౌకగా దొరుకుతాయని ప్లాస్టిక్ బాక్సుల వైపు వెళ్లడం ఆరోగ్యానికి చేటు. బరువు తక్కువ, రంగురంగుల డిజైన్లలో లభిస్తాయి. వేడి ఆహారాన్ని ప్లాస్టిక్‌లో ఉంచినప్పుడు అది హానికరమైన రసాయనాలను విడుదల చేస్తుంది. ఇది దీర్ఘకాలంలో క్యాన్సర్ వంటి వ్యాధులకు దారితీసే ప్రమాదం ఉంది. అత్యవసరమైతే తప్ప ప్లాస్టిక్ వాడకపోవడమే మంచిది.

# పొద్దుతిరుగుడు సూపర్ బెనిఫిట్స్..




మహిళల హార్మోన్ల సమతుల్యత, ఋతుక్రమ నొప్పుల ఉపశమనానికి పొద్దుతిరుగుడు విత్తనాలు అద్భుత ఔషధం. వీటిలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. చిరాకు, కోపాన్ని తగ్గించి, క్యాన్సర్, గుండె జబ్బుల నుండి రక్షణ కల్పిస్తాయి. ఎముకల బలోపేతానికి, డయాబెటిస్ నియంత్రణకు కూడా సహాయపడతాయి. మహిళల శరీరంలో హార్మోన్ల సమతుల్యతలో అనేక హెచ్చుతగ్గులు ఉంటాయి. వయసు పెరిగే కొద్దీ ఈ మార్పులు వారిని చాలా ఇబ్బంది పెట్టడం ప్రారంభిస్తాయి. దీని కారణంగా వారు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. మహిళలు తరచుగా చిరాకుగా కనిపిస్తుంటారు. చిన్న విషయాలకే కోపంగా ఉండటం ప్రారంభిస్తారు. దీంతో పాటు పీరియడ్స్ సమయంలో తీవ్రమైన కడుపు, వెన్నునొప్పి సమస్యను ఎదుర్కోవలసి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో చాలా మంది మహిళలకు ఎక్కువ రోజుల ముందుగానే పీరియడ్స్ నొప్పులు రావడం ప్రారంభిస్తాయి.. అలాంటి మహిళలు సమస్యను ఎలా వదిలించుకోవాలో తెలియక చాలా ఆందోళన చెందుతారు. కానీ, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. ఎందుకంటే..అటువంటి పరిస్థితుల్లో కొన్ని విత్తనాలు మీకు ఆరోగ్యానిస్తాయి. అందులో ఒకటి పొద్దుతిరుగుడు. పొద్దుతిరుగుడు విత్తనాలు చాలా శక్తివంతమైనవి. దీనిలో ప్రోటీన్, కొవ్వు మంచి పరిమాణంలో ఉంటుంది. అంతేకాదు.. అనేక రకాల విటమిన్లు, జింక్, మాంగనీస్, రాగి, మెగ్నీషియం, ఇనుము, పాంతోతేనిక్ ఆమ్లం వంటివి సమృద్ధిగా లభిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో ఇతర విత్తనాల కంటే ఎక్కువ విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అంతేకాదు..క్యాన్సర్‌ను నివారించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. థైరాయిడ్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారు కూడా పొద్దుతిరుగుడు విత్తనాలను తీసుకోవాలి. ఇది ఎముకలను బలపరుస్తుంది. కణాల పెరుగుదలకు సహాయపడుతుంది. ఈ విత్తనంలో సరైన మొత్తంలో అయోడిన్, సెలీనియం ఉంటాయి. ఇది థైరాయిడ్ హార్మోన్‌ను సమతుల్యం చేస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ ఇ, ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలను క్రమం తప్పకుండా తీసుకుంటే అనేక రకాల క్యాన్సర్‌ల నుండి రక్షించుకోవచ్చు. ఈ విత్తనాల్లోని విటమిన్ ఇ క్యాన్సర్ నిరోధకమే కాకుండా గుండెను బలంగా చేయడంలో కూడా చాలా శక్తివంతమైనది. ఇది గుండె నుండి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగిస్తుంది. ట్రైగ్లిజరైడ్‌లను కూడా తగ్గిస్తుంది. గుండెలో మంటను నివారిస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలలో అనేక రకాల ఖనిజాలు ఉంటాయి. వాటిలో మెగ్నీషియం, పాంటోథెనిక్ ఆమ్లం ఉన్నాయి. ఇవి కండరాల నొప్పులను తగ్గిస్తాయి.



# ప్రతి రోజూ టమోటా తింటే ఏమవుతుంది?

టమోటాలతో ప్రత్యేక సూప్‌లు, సాస్‌లు, చట్నీలను కూడా తయారు చేస్తారు. వంటల రుచిని పెంచే ఈ జ్యుసి టమాటాలు పోషకమైన ఆహారంగా పనిచేస్తాయి. మీ ఆరోగ్యంపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. కానీ, ప్రతిరోజూ టమోటాలు తినడం వల్ల మీ శరీరంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? అన్ని కూరగాయల్లో కెల్లా టమాటాది ప్రత్యేక స్థానం. ఎందుకంటే.. వంట ఏదైనా సరే.. టమాటా లేనిదే అసంపూర్ణం అని చెప్పాలి. వివిధ రకాల కూరగాయలు, సలాడ్‌లతో సహా అనేక వంటలలో ఉపయోగిస్తారు. టమోటాలతో ప్రత్యేక సూప్‌లు, సాస్‌లు, చట్నీలను కూడా తయారు చేస్తారు. వంటల రుచిని పెంచే ఈ జ్యుసి టమాటాలు పోషకమైన ఆహారంగా పనిచేస్తాయి. మీ ఆరోగ్యంపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. కానీ, ప్రతిరోజూ టమోటాలు తినడం వల్ల మీ శరీరంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? విటమిన్ సి, పొటాషియం, లైకోపీన్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ముఖ్యంగా గుండె ఆరోగ్యం, చర్మం, జీర్ణవ్యవస్థకు ఇవి ప్రయోజనకరంగా ఉంటాయి. ముఖ్యంగా యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉండడం వల్ల శరీరంలో పేరుకుపోయిన మలినాలు బయటకు పోతాయి. రోజూ పచ్చి టమాటా తింటే బీపీ తగ్గడంతో పాటు కొలెస్ట్రాల్ లెవెల్స్ కంట్రోల్ లో ఉంటాయి. ఇమ్యూనిటీ కూడా పెరుగుతుంది. టమాటాలో విటిన్ సి ఉంటుంది. రోగనిరోధక శక్తి పెరగడానికి ఇది చాలా కీలకం. టమాటా యాంటీ ఆక్సిడెంట్ లా కూడా పని చేస్తుంది. బాడీ సెల్స్ డ్యామేజ్ కాకుండా అడ్డుకుంటుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. స్కిన్ ఎప్పుడూ హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా రక్షిస్తుంది. టమాటాతో జీర్ణ శక్తి పెరుగుతుంది. అందుకు కారణం ఏంటంటే..టమాటాలో ఫైబర్ అధికంగా ఉంటుంది. టమాటాలో విటమిన్ కె సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా ఉంచుతుంది. బ్లడ్ క్లాటింగ్ లేకుండా చూస్తుంది.

# వంటగదిలో ఈ తప్పులు చేస్తున్నారా..!



హిందూ ధర్మశాస్త్రం ప్రకారం.. ఇల్లు కేవలం నివాసం మాత్రమే కాదు.. అది శక్తి నిలయం. ముఖ్యంగా ఇంట్లోని వంటగది అత్యంత పవిత్రమైన ప్రాంతం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం, ఐశ్వర్యం, శ్రేయస్సుకు మూలమైన అన్నపూర్ణేశ్వరి దేవి కొలువయ్యే స్థానం ఇది. అయితే మనం తెలియకుండా చేసే కొన్ని చిన్న తప్పులు వంటగదిలో వాస్తు దోషాలను కలిగించి, తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు, కుటుంబ కలహాలకు దారితీస్తాయని వాస్తు నిపుణులు హెచ్చరిస్తున్నారు. మురికి పాత్రలు: చాలామంది రాత్రి పూట భోజనం చేసిన తర్వాత పాత్రలను కడగకుండా సింక్‌లోనే వదిలేసి, ఉదయాన్నే శుభ్రం చేస్తుంటారు. వాస్తు ప్రకారం ఇది అత్యంత ప్రమాదకరం. రాత్రంతా ఉండే మురికి పాత్రలు ప్రతికూల శక్తిని పెంచుతాయి. ఇది లక్ష్మీదేవి రాకను అడ్డుకోవడమే కాకుండా, ఇంట్లో అనవసర ఖర్చులను పెంచుతుందని వాస్తు శాస్త్రం చెబుతోంది. అగ్ని - నీరు: వంటగదిలో స్టవ్, సింక్ లేదా వాటర్ ట్యాప్ ఒకదానికొకటి చాలా దగ్గరగా లేదా ఒకే వరుసలో ఉండకూడదు. అగ్ని, నీరు విరుద్ధ అంశాలు కావడం వల్ల ఇవి దగ్గరగా ఉంటే దంపతుల మధ్య గొడవలు, అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. మందులు-విరిగిన పాత్రలు: వంటగదిని కేవలం ఆహారానికి మాత్రమే పరిమితం చేయాలి. వంటగదిలో మెడికల్ కిట్‌లు లేదా మందులు ఉంచడం అశుభం. ఇది ఇంట్లోని వారు తరచూ అనారోగ్యం పాలయ్యేలా చేస్తుంది. పగిలిన పాత్రలు ఆర్థిక నష్టానికి, పేదరికానికి సంకేతం. వాటిని వెంటనే తొలగించాలి. స్టవ్ పైన లేదా వంటగదిలో అద్దం, దేవతల ఫోటోలు ఉంచడం వాస్తు విరుద్ధం. శుభప్రదమైన దిశలు: వంట చేసేటప్పుడు ఎల్లప్పుడూ తూర్పు వైపు ముఖం ఉంచడం శ్రేయస్కరం. దక్షిణం వైపు తిరిగి వంట చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. వాస్తు ప్రకారం వంటగది ఆగ్నేయ మూలలో ఉండటం అత్యంత శుభప్రదం. వంటగదిలోకి చెప్పులు ధరించి రావడం వల్ల ఆహార స్వచ్ఛత దెబ్బతింటుంది. వంటగదిని ఎల్లప్పుడూ శుభ్రంగా, గాలి వెలుతురు వచ్చేలా ఉంచుకోవాలి. ప్రతిరోజూ సాయంత్రం వంటగదిలో ఒక చిన్న దీపం లేదా వెలుగు ఉండేలా చూసుకోవడం వల్ల ఇంట్లో సిరిసంపదలు వృద్ధి చెందుతాయని వాస్తు పండితులు సూచిస్తున్నారు.

# ప్రభాస్ 'యానిమల్'లా చేస్తే ఒప్పుకుంటారా?




చిన్న హీరోలు, మీడియం రేంజ్ హీరోలు ఏ సినిమా అయినా చేయవచ్చు, ఎలాంటి పాత్రల్లో అయినా నటించవచ్చు. కానీ ఒక స్టార్ హీరో, క్రేజ్ ఉన్న హీరో, ఆకాశమే హద్దు అన్నట్లుగా ఇమేజ్ ఉన్న హీరో ఏ పాత్రను పడితే ఆ పాత్రను చేయడానికి వీలు లేదు. ఒక వేళ అలా చేస్తే కచ్చితంగా ఫ్యాన్స్ నుంచి, ప్రేక్షకుల నుంచి తిరస్కరణ ఎదుర్కొన్న సందర్భాలు చాలా ఉన్నాయి. ఒకవేళ హీరో ఇమేజ్ ను పూర్తిగా పక్కన పెట్టి సినిమా చేయాలి అంటే కంటెంట్ అద్భుతంగా ఉండాలి, దర్శకుడు ప్రతిభావంతుడు అయ్యి ఉండాలి. ఆ ఇమేజ్ ను డామినేట్ చేసే విధంగా కంటెంట్ ఉన్నప్పుడు మాత్రమే ప్రేక్షకులు ఆ హీరోను మరోలా చూసేందుకు ఒప్పుకుంటారు. ఇప్పుడు ప్రభాస్ ను దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తనదైన శైలిలో చూపించేందుకు రెడీ అయ్యాడు. స్పిరిట్ సినిమా ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రభాస్ ఫ్యాన్స్‌లో ఒకరకమైన ఆందోళన కలిగిస్తోంది.

**ప్రభాస్ హీరోగా స్పిరిట్ మూవీ...**

ప్రభాస్ హీరోగా ఇప్పటి వరకు చేసిన సినిమాలు మొత్తం ఒక ఎత్తు అయితే, స్పిరిట్ సినిమా ఒక ఎత్తు అన్నట్లుగా ఉండబోతుంది. ప్రభాస్ అనగానే మృదు స్వభావి, ఆయన చాలా కామ్ గోయింగ్, క్యూట్ పర్సన్ అనే అభిప్రాయం ఉంటుంది. అలాంటి వ్యక్తి అలాంటి పాత్రల్లో నటిస్తేనే బాగుంటుంది. వ్యక్తిగతంగా ఒక రకమైన వ్యక్తిని సినిమాలో మరో రకంగా చూపించే ప్రయత్నం చేస్తే కొన్ని సార్లు మిస్ ఫైర్ అయ్యే ప్రమాదం ఉంది. ప్రభాస్ వ్యక్తిగతం కు దర్శకుడు సందీప్ రెడ్డి వంగ యొక్క హీరోల ప్రవర్తనకు పూర్తి విభిన్నంగా ఉంటుంది. సందీప్ రెడ్డి సినిమాల్లో హీరోలను చూసి కొన్ని సార్లు బాబోయ్ మరీ ఇంత బోల్డ్‌గా జనాలు ఉంటారా.. మరీ ఇలా పచ్చిగా బూతులు మాట్లాడుతారా అనే అభిప్రాయం కలుగుతుంది. సందీప్ మరీ హద్దులు దాటి మరీ బూతులు మాట్లాడిస్తున్నాడు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్న వారు ఉన్నారు. ఇప్పుడు వారంతా కూడా ప్రభాస్‌తో సందీప్ ఎలాంటి డైలాగ్స్ చెప్పిస్తాడో అనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


**సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో ప్రభాస్...**

యానిమల్ సినిమాతో పాటు సందీప్ అంతకు ముందు చేసిన సినిమాలోనూ హీరో పాత్రను బోల్డ్‌గా డిజైన్ చేయడంతో పాటు, చాలా సీన్స్ ను పెద్దలకు మాత్రమే అన్నట్లుగా చేయడం జరిగింది. ప్రభాస్ సినిమా

అంటే అందరూ చూసే విధంగా ఉండాలి అనేది చాలా మంది అభిప్రాయం. కానీ సందీప్ చేస్తే ప్రభాస్ సినిమాను అందరూ చూడలేరేమో అనే అనుమానం కలుగుతోంది. ప్రభాస్ వంటి సాఫ్ట్ యాక్టర్ ను యానిమల్ సినిమాలో రణబీర్ కపూర్ మాదిరిగా చూపిస్తే తెలుగు ప్రేక్షకులు మాత్రమే కాకుండా ఏ భాషకు చెందిన ప్రేక్షకులు కూడా ఒప్పుకోక పోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రభాస్ వంటి క్యూట్ హీరో ను చాలా రఫ్‌గా, హీరోయిన్‌తో రొమాంటిక్ సీన్స్ లో చూపించడం వల్ల ప్రేక్షకులు కూడా కచ్చితంగా ఇబ్బంది ఫీల్ అయ్యే అవకాశం ఉంది అనేది విశ్లేషకుల అభిప్రాయం.

# అనీల్ 10వ సినిమా కోసం 50 రోజులా!

డైరెక్టర్లలలో వేగంగా కథ రాసి సినిమా పూర్తి చేసే దర్శకుడు ఎవరు? అంటే మొన్నటి వరకూ అంతా డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ పేరు జపించేవారు. కానీ పూరి ఫెయిల్యూర్స్ లో ఉండటంతో పాటు, స్పీడ్ కూడా తగ్గించడంతో? ఇప్పుడా స్థానాన్ని కోల్పోయారు. ఆ స్థానంలో హిట్ మెషిన్ అనీల్ రావిపూడి ఆక్రమించాడు. అనీల్ ఇప్పటి వరకూ తొమ్మిది సినిమాలు డైరెక్ట్ చేసాడు. అవన్నీ బ్లాక్ బస్టర్లే. కమర్శియల్ గా మంచి వసూళ్లను సాధించాయి. ఈ సినిమాల షూటింగ్ అంతా కూడా వేగంగా పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చాడు. దాదాపు అన్ని సినిమాలు నెలల వ్యవధిలోనే పూర్తి చేసి రిలీజ్ చేసాడు. ఈ సినిమాల స్టోరీలు సిద్దం చేయడం కోసం అనీల్ తీసుకున్నది చాలా తక్కువ సమయమే. ఒకే ఒక్క సినిమా స్టోరీ సిద్దం చేయడం కోసం మూడు నెలలు సమయం కేటాయించిగా, మిగతా ఎనిమిది సినిమాలకు నెలలోపే కేటాయించాడు. ఇటీవలే రిలీజ్ అయిన -మన శంకరవరప్రసాద్ గారు- కథకు అనీల్ తీసుకున్న సమయం కేవలం 25 రోజులే. వైజాగ్ పార్క్ హోటల్ లో సిట్టింగ్ వేసి 25 రోజుల్లోనే స్టోరీ సిద్దం చేసి హైదరాబాద్ వచ్చాడు. ఇప్పుడాసినిమా వందల కోట్ల వసూళ్లు దిశగా దూసుకుపోతుంది. 25 రోజుల్లోనే ఇంత గొప్ప కథ రాసిన అనీల్ ఇంకా ఎక్కువ సమయం కేటాయిస్తే ఇంకా మంచి కథ రాస్తాడు కదా? అన్న సందేహం చాలా మందిలో ఉంది. కానీ అనీల్ అందుకు వ్యతిరేకం. తాను నమ్మిన ఫార్మెట్ ని మాత్రం ఎప్పటికీ వదలనంటున్నాడు. స్టోరీ విషయంలో రోజుల్లోనూ పూర్తి చేయాలన్నది అతడి ప్లాన్. ఈ నేపథ్యంలో అనీల్ 10వ సినిమా స్టోరీ అప్ డేట్ కూడా తెరపైకి వస్తోంది. ఈ సినిమా కోసం అనీల్ 50 రోజులు సమయం కేటాయించాలనుకుంటున్నాడుట. 45 నుంచి 50 రోజుల మధ్యలో పూర్తయ్యే అవకాశం ఉందంటున్నారు. అదే పార్క్ హోటల్ బీచ్ ముందు కూర్చుని స్టోరీ సిద్దం చేయనున్నాడు. మరో రెండు వారాల తర్వాత అనీల్ నేరుగా వైజాగ్ చేరుకుంటాడని సన్నిహితుల నుంచి తెలిసింది. ఈసారి కూడా కథ పరంగా చాలా సింపుల్ గానే ఉంటుందని..హీరో ఇమేజ్ ఆధారంగా స్టోరీ సిద్దం చేసే అవకాశాలున్నాయంటున్నారు. హీరో ఎవరు? అన్నది అనీల్ కూడా ఫిక్సై అయ్యాడన్నది తాజా అప్ డేట్. అయితే ఆ హీరో పేరు మాత్రం రివీల్ చేయలేదు. స్టోరీ పూర్తయిన తర్వాత ఆ హీరోకి నేరేట్ చేసే వరకూ ఆ వివరాలు గోప్యంగా ఉంటాయంటున్నారు. ఈ కథలో కూడా హీరో ఇన్వాల్వ్ మెంట్ ఉండదని అనీల్ పూర్తి స్వేచ్ఛతో చేసే మరో ఎంటర్ టైనింగ్ స్క్రిప్ట్ గానే ఉంటుందని అంటున్నారు. దీనికి సంబంధించి మరింత సమాచారం ఫిబ్రవరిలో బయటకు వచ్చే అవకాశం ఉంది. అయితే అనీల్ హీరోగా ఇప్పటికే కింగ్ నాగార్జునను ఫిక్సైనట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది.



# చీరకట్టులో సంయుక్త అందాలు.. ఆ సోయగానికి ఫిదా!




సంయుక్త మీనన్.. పవన్ కళ్యాణ్ హీరోగా రానా కీలక పాత్రలో పోషిస్తూ వచ్చిన భీమ్లా నాయక్ సినిమాలో రానాకి జోడిగా.. తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఇకపోతే పలు చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించిన ఈమె గత ఏడాది బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన అఖండ సీక్వెల్ అఖండ 2 సినిమాలో నటించి తన అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. ఇక ఈ ఏడాది శర్వానంద్ హీరోగా వచ్చిన నారీ నారీ నడుమ మురారి సినిమాలో హీరోయిన్గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతి సందర్భంగా వచ్చిన ఈ సినిమా మంచి కామెడీ ఎంటర్టైన్మెంట్ మూవీ అని చెప్పవచ్చు.

ఇకపోతే ప్రస్తుతం సంక్రాంతి సందర్భంగా థియేటర్లలోకి వచ్చిన నేపథ్యంలో మరొకవైపు తన అందంతో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా పట్టుచీర కట్టుకొని అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ముఖ్యంగా భిన్నభిన్నమైన ఫోజులు ఇస్తూ ప్రేక్షకులను మెస్మరైజ్ చేసింది. సింపుల్ హెయిర్ స్టైల్ తో జడలో మల్లె పువ్వులు పెట్టుకొని చేతిలో తామర పువ్వు పట్టుకొని ఏదో ఆలోచిస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది. ముఖ్యంగా పెద్ద పెద్ద జుంకాలతో తన అందాన్ని రెట్టింపు చేసుకున్న ఈమె మెడలో ఏమీ లేకపోయినా తన అందంతో అభిమానులను ఆకట్టుకుంది..మొత్తానికైతే సంయుక్త మీనన్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్గా మారుతున్నాయి. 2016లో పాప్ కార్న్ అనే మలయాళం చిత్రంతో హీరోయిన్గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి.. తమిళ్, కన్నడ, తెలుగు సినిమాలలో నటిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకుంది. భీమ్లా నాయక్ సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈమె.. కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన బింబిసారా సినిమాతో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. తర్వాత కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నేరుగా తెలుగులో చేసిన చిత్రం సార్. ఈ సినిమాలో టీచర్ పాత్రలో నటించి తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఇక ఆ తర్వాత వచ్చిన విరూపాక్ష సినిమాలో మరోసారి తన నటనతో మంచి మార్కులు వేయించుకుందని చెప్పవచ్చు. హీరోయిన్గా ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. ఇందులో డెవిల్ పాత్రలో అందరిని భయపెట్టేసింది. అలా తన పర్ఫామెన్స్ తో మెప్పిస్తున్న ఈమె ఇప్పుడు నారి నారి నడుమ మురారి చిత్రంలో మరోసారి మెప్పించింది. ఇక ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే.. నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభు సినిమాలో నటిస్తోంది. ఇందులో మరో హీరోయిన్ నభా నటేష్ కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇక తర్వాత మహారాగ్ని అనే హిందీ సినిమాలో నటిస్తోంది. అంతేకాకుండా రామ్ అనే మలయాళం చిత్రంలో నటిస్తున్న ఈమె.. బెంజ్ అనే తమిళ చిత్రంలో కూడా నటిస్తోంది. అంతేకాదు విజయ్ సేతుపతి, పూరీ జగన్నాథ్ కాంపినేషన్లో వస్తున్న స్లమ్ డాగ్ అనే సినిమాలో కూడా హీరోయిన్గా నటిస్తోంది.

# ఎల్లమ్మతో అంత ఈజీ కాదు అని ముందే చెప్పాడా?

-బలగం-..కథను, కథలోని అర్ద్రతను బలంగా నమ్మి చేసిన సినిమా ఇది. పల్లెల్లోని మనుషుల మధ్య ఉండే సున్నితమైన భావోద్వేగాలు..మనిషిని మనిషిని అవి ఎలా దూరం చేస్తున్నాయో చూపించిన తీరు, బంధాలని కలుపుకు పోవాలని చూపించిన విధానం ప్రేక్షకులతో పాటు పండితుల్ని కూడా ఆకట్టుకుంది. దర్శక నిర్మాతలపై ప్రశంసల వర్షం కురిపించింది. పలు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పురస్కారాల్ని అందించింది. ఇలాంటి సినిమా తరువాత దర్శకుడు వేణు యెల్దండి ఎలాంటి మూవీతో ప్రేక్షకుల ముందుకొస్తాడా? అని అంతా ఆసక్తిగా ఎదురు చూశారు. అందరూ ఆసక్తిగా ఎదురుచూసినట్లే వేణు -ఎల్లమ్మ- అంటూ మరో రూటెడ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రానున్నట్టు ప్రకటించాడు. దిల్ రాజు నిర్మాత. రీసెంట్‌గా ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌ని విడుదల చేయడమే కాకుండా ఇందులో హీరోగా మ్యూజిక్ డైరెక్టర్ రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ నటిస్తున్నట్టుగా ప్రకటించారు. పర్శిగా దేవీ నటిస్తున్నట్టుగా క్లారిటీ ఇస్తూ తన క్యారెక్టర్‌ని, సినిమాలో తన మేకోవర్‌ని చూపించి షాక్ ఇచ్చారు. హీరోగా దేవీకి ఇదే ఫస్ట్ మూవీ. కొంత కాలంగా తను హీరోగా అరంగేట్రం చేస్తున్నాడంటూ ప్రచారం జరుగుతూ వచ్చింది. ఈ ప్రచారంపై ఎప్పటికప్పుడు దాటవేస్తూ వచ్చిన దేవిశ్రీప్రసాద్ ఫైనల్‌గా -ఎల్లమ్మ-తో హీరోగా అరంగేట్రం చేయడానికి రెడీ అయిపోయాడు. డప్పు వాయిద్య కారుడిగా దేవీ పాత్ర ఉంటుందని గ్లింప్స్‌తో క్లారిటీ వచ్చేసింది. ఈ క్యారెక్టర్ కోసం ముందు హీరో



నేచురల్ స్టార్ నానిని అనుకున్నారు. స్క్రిప్ట్ నరేషన్ అంతా అయిపోయింది. ఇక అనౌన్స్ చేయడమే తరువాయి.. అంతలోనే హీరో ఛేంజ్.. తరువాత సీన్‌లోకి నితిన్ వచ్చి చేరాడు. అంతా ఓకే -తమ్ముడు- రిలీజ్ తరువాతే సినిమా పట్టాలెక్కించాలని ప్లాన్ చేశారు. కానీ ప్లాన్ మళ్లీ మారింది. హీరో మళ్లీ మారాడు.. ఫైనల్‌గా ఈ ప్రాజెక్ట్‌లోకి దేవీశ్రీప్రసాద్ వచ్చి చేరాడు. ఇంతకీ నాని, నితిన్ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడానికి కారణం ఏంటన్నది ఎవరికీ తెలియదు.. బయటికి మాత్రం డేట్స్ సమస్య, కొన్ని మార్పులు. కానీ అసలు విషయం ఏంటన్నది రీసెంట్‌గా దిల్ రాజు ఓ మీడియాతో మాట్లాడుతూ చెప్పేశాడు. -ఎల్లమ్మ- ప్రాజెక్ట్ గురించి చెప్పినప్పుడే దిల్ రాజు ఇది అంత ఈజీ కాదని దర్శకుడు వేణు యెల్దండికి చెప్పాడట. సినిమా పేరు -ఎల్లమ్మ - అన్నప్పుడు ఇందులోకి రావాలనుకున్న హీరో అంతా చూసుకున్నాకే ఎంటరవుతాడు. హీరోయిన్ ఓరియెంటెడ్ మూవేనా? అనే అనుమానం సహజంగానే ఉంటుంది. ఇవన్నీ నేను ఆలోచిస్తాను..అయితే బలంగం వేణుకు ఇదంతా అర్థం కాదు. ఈ కథ అనుకున్నప్పుడే వేణు ఇది అంత ఈజీ కాదని చెప్పా. ఎందుకంటే మనం పెట్టిన టైటిల్. కథ ప్రకారం -ఎల్లమ్మ- టైటిల్ తప్ప దీనికి మరోటి అనుకోలేం. మార్చడానికి కూడా లేదు. ఈ కథకు ఈ టైటిలే ఉండాలి. ఏదైతే కథలో ఉన్న సోల్ ఉందో దాన్నే తెరపైకి తీసుకురావాలి- అన అసలు విషయం బయటపెట్టాడు.